51

Reg. No. 757

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.
జానపాడు.

సంపుటము 18 | 1926 సం॥ ఆగష్టు నెల. | సంచిక 5

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	రు 10 0 0	చందాదారులకు	3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, వెనికేపల్లి.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, చినబీరవెల్లి.
౩ బాకరాజు పరాంకుశరావుదేశాయిగారు. యాడవరం.
౪ శ్యామశింగుగారు-నెల్లుట్లసాపురసంస్థానముల మేనేజరు- నెల్లుట్ల.
౫ శ్రీమద్వేంకటశేషారెడ్డి రామచంద్రారెడ్డి దేశముఖుగార్లు, అల్లాదుర్గసంస్థానము.

పోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, జామిఅగ్రహారం.
౨ ఎనమండ్ర లక్ష్మీనరసింహముగారు, మర్చెంటు, బెజవాడ.
౩ రాజా వెంకటాద్ర్యప్పారావు, బహదరుగారు, వుయ్యూరుయెస్టేటు.
౪ రాజామంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి.
౫ తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.
౬ శ్రీరామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౭ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కొండపాకము
౮ చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౯ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి, దేశముఖుగార్లు- నారాయణపురము
౧౦ టి. లక్ష్మణసింహుగారు, జోనగాం
౧౧ నెల్లుట్ల నరసింహారావుగారు, జోనగాం
౧౨ రంగాచార్యులుగారు, ముక్తారు, దేశముఖు, మసీదుపల్లె.
౧౩ చేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.
౧౪ జాగర్లమూడి కుప్పస్వామినాయఁడుగారు, కారంచేడు
౧౫ పిశుపాటి వెంకటరాయశర్మగారు, కరవది
౧౬ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, సిరిసిల్ల.
౧౭ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానుకోండూరు
౧౮ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యులఅయ్యవార్లంగారు-శాతాపురం
౧౯ కొత్వాలి వెంకటేశ్వరరావుగారు, సంగెం

సహాయులు

౧ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౨ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకినాడ
౩ సంగెం రామారావుగారు, సంగెం
౪ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౫ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల
౬ రంగావఝ్ఝల రంగయ్యగారు, నర్సారావుపేట

అభినవసరస్వతి

సంపుటము ౧౭ { జానపాడు ౯య సం॥ శ్రావణమాసము } సంచిక ౫

—: కృతి విమర్శనము. :—

కాళిదాసభవభూతులు:— ఇది సంపూర్ణ శివరావుగారిచే గుడివాడలోఁ బ్రచురింపఁబడు నాంధ్రగ్రంథరత్నాకరమను గ్రంథమాలకు ద్వితీయరత్నముగాఁ గూర్పఁబడిన యనువాదగ్రంథము. అనువాదకులు జంధ్యాల శివన్నశాస్త్రిగారు. వీరు గుడివాడలోని హిందీపాఠశాలలో నుపాధ్యాయులనియుఁ దిరుపతి వేంకటేశ్వరకవులకు శిష్యులనియు నుభయభాషాకవులనియు నింతకుము న్నొకపరి ' దుర్గాదా ' సను గ్రంథముపై నభిప్రాయమిచ్చెడిపట్లఁ దెలిపియుంటిమి. ద్విజేంద్రలాలురాయ లను నొక వంగదేశీయపండితుఁ డీకాళిదాసభవభూతు లను గ్రంథమును వంగభాషలో వ్రాసియుండ శివన్నశాస్త్రిగారు ప్రకృతము తెనిఁగించిరి. అభిజ్ఞానశాకుంతలనాటకమును గాళిదాసుఁడు నుత్తరరామచరిత్రనాటకమును భవభూతియు రచించియుండుట పండితు లెఱింగియున్న విషయమే. అట్టికాళిదాసభవభూతులు రచించిన యభిజ్ఞానశాకుంతలోత్తరరామచరిత్రనాటకముల విమర్శనమునకే కాళిదాసభవభూతు లని ద్విజేంద్రబాబుగారు పేరిడియెను. ఈయన యాధునికనాటకకారులలో నగ్రగణ్యుఁడనియు నధునాతనకవిసార్వభౌముఁడని కొనియాడఁబడు రవీంద్రనాథఠాకురుగారును నాటకరచనలో నీయనకుఁ జాలఁడనియుఁ బెక్కండ్రు పండితకవు లభిప్రాయమిచ్చియున్నారు. ఈద బ్రహ్మాసీయువిమృష్టాంశములలో నొక్క [illegible] తెనిఁగించి శివన్నశాస్త్రిగారు లోకమునకుఁ జాల నుపకరించిరి. వీరి భాష చాల మృదులమై చదువరులకు హృదయంగమమై యలరా[illegible]డిని. దీని వెల యాంధ్రగ్రంథరత్నాకరమునకుఁ జందాదారులుగానున్న వారికి 0-12-0 లును, దదితరులకు 1-0-0 యును నైయున్నది.

కావలయువారు " మేనేజరు, ఆంధ్రగ్రంథరత్నాకరము, గుడివాడ, కృష్ణాజిల్లా " యని వ్రాసికొనవలయును.

—* యథార్థవృత్తాంతము. *—

గుంటూరునకు శ్రీ పుష్పగిరిపీఠాధ్యక్షులు దయచేసినప్పుడు వారి సంస్థానపండితులుగానుండిన నేను వైశ్యసంఘమును నిందించితి నని కొందఱు కలహప్రియులు బోధించినందున నిజము తెలియని వైశ్యోత్తములు బెజవాడ బందరు మొదలగు నగరములలో సభలు గావించి నాయందుఁ దమకుఁగల యసహ్యతను వెలిపుచ్చుచు వార్తాపత్రికలలో నీవృత్తాంతమును బ్రకటించినట్లు నాకుఁ దెలిసినది. (సత్యవృత్త)మును నిష్పక్షపాతులకుఁ దెలియఁజేయుట నా కర్తవ్యము గాన నీవ్యాసమును బ్రకటించుచున్నాను. గుంటూరునకు శ్రీపుష్పగిరిపీఠాధ్యక్షులు దయచేయుటకుఁ గొంతకాలముక్రింద నార్యవైశ్యసంఘమువారు త్రిమతపీఠాధ్యక్షులను బూజించఁగూడదని యొక తీర్మానమును జేసికొనియుండిరఁట. దాని ననుసరించి శ్రీ పుష్పగిరిపీఠము గుంటూరు ప్రవేశించుటకు వారమురోజులకుఁ బూర్వము రా॥ పోలిసెట్టి యాదినారాయణగుప్తగారు రోకసంఘము పక్షమునఁ బుష్పగిరి పీఠమువారిని దూషించుచు వారిని వైశ్యులు పూజించఁగూడదని యొకపత్రికను బ్రకటించెను. శ్రీ స్వామివారు చాతుర్వర్ణ్యగురువులుగాన గుంటూరుపురవాస్తవ్యులగు బ్రాహ్మణాదుల ప్రార్థన ననుసరించి గుంటూరునకు దయచేసిరి. పురప్రవేశమును సన్నిపేటలలో భిక్షాపాదపూజాది సత్కారములును మహావైభవముతో జరిగినవి. వైశ్యులలో దేవబ్రాహ్మణభక్తులు పలువురుగలరు. అందునను వారు [illegible] వెలసి తీర్థప్రసాదములు [illegible] సంఖ్యాకులే [illegible] ఇట్టివారిలో రా॥ [illegible] ముగారు, లింగమల్లు నాగలింగయ్యగారు మొదలగు వైశ్యులు తమ పితృపితామహాదులచేఁ బూజింపఁబడిన గురుపీఠమును బూజింపకుండుట తమ కశ్రేయస్కరమని గ్రహించి శ్రీవారికి భిక్షలఁ జేయఁ బ్రయత్నించిరి. అప్పుడు గురునిందకులు కొందఱు " మీరు పీఠస్థులఁ బూజింపవలదు, వారు మనను వైశ్యులు కాగనియు సంకరజాతులనియు

దూషించిరి, స్త్రీనిబూజించుట మహిళలకును కనమానకర " మని బోధించి నిరోధించిరి.

అప్పుడు భిక్షలం జేయుందలంచిన వైశ్యులు శ్రీవారి సంస్థాన పండితుండగు నావద్దకు వచ్చి "వైశ్యుల దూషించి గ్రంథము ప్రకటించిన శృంగగిరిపీఠాధ్యక్షులకును బుష్పగిరిపీఠాధ్యక్షులకును నొకశాఖవారు గాన పరిని బూజింపవల దని మాసంఘము మమ్ము బహిష్కరించుచున్నది, దీని నిజమేమి" యని నన్నుం బ్రశ్నించిరి. అప్పుడు నేను "శృంగగిరివారికిని నీపీఠస్థులకును దేశవిభాగము కలదు, వారి నిగ్రహానుగ్రహము లీపీఠస్థులయందు ప్రవర్తింపవు. ఆగ్రంథకర్తతో మాకు సంబంధము లేదు, శృంగగిరిస్వామివారు మహాపండితులు, నిష్కళంకులు, మహాతపశ్శాలులు, వారైనను స్వతంత్రులుగా నొకసంఘము నేల దూషింతురు? వారు ప్రకటించిన గ్రంథము మీవద్దనున్నం దెండు, దానియర్థము చెప్పెద" నని చెప్పితిని. అప్పుడు వారివద్ద నాగ్రంథము లేదు. "దాని నిండు, దానియర్థమును బండితులవలన గ్రహింతుము, ఆగ్రంథమందు దోషమున్న యెడల మేము మీతో నేకీభవింతు" మని గురునిందకుల నడిగిరి. వారు "కొంత ద్రవ్యము ధారావత్తుంచిన యెడల నాగ్రంథము నిచ్చెద" మనిరి. "అట్లే మేముకొందల రూప్యములు ధారావత్తుంచి యాగ్రంథమును దెచ్చిరి. అది దూషణాగ్రంథము కాదు. రా॥ ఆత్మకూరు లక్ష్మీనరసింహముగారు ప్రకటనము చేసినప్పుడు "ఇటులం జేయుట కూడునా కూడదా? ఈవిషయమై శాస్త్రీయముగ నిర్ణయము సెలవీయవలసిన" దని నానాదేశస్థులగు బ్రాహ్మణాదులు ప్రార్థింపంగా వారికిం దగుసమాధానము చెప్పి ధర్మస్థాపనము చేయుట శ్రీశంకరులయాజ్ఞాప్రకారము పీఠస్థులకుం గర్తవ్యము గాన నా "యిప్పుడు కోమట్లనివ్యవహరింపబడువారు వైశ్యులగుటకు సంశయము లేదు, వైశ్యులకు వేదోక్తకర్మాధికారము కలదు; అయినను జిరకాలముక్రింద నాసంప్రదాయములు లోపించి పురాణోక్తకర్మానుష్ఠానమే కోటివశ్యకు వైశ్యులకు వచ్చుచున్నది, ఇప్పుడు తాము తంత్రశాస్త్రాల యాచారమును మాని తాము నూతనముగా వైదికగోత్రములను వేదశాఖలను గల్ప

సూత్రములను నిచ్చకువచ్చినట్లు కల్పనచేసికొని వైదికకర్మముల నాచరించుట యుక్తముకాఁ" దని చెప్పిరి. 'యోనిబీజాభ్యాం పరిశుద్ధాశ్చాస్త్రోక్తకర్మానుష్ఠాతారో వైశ్యా నోపలభ్యంతఏవ' యను పంక్తి యాగ్రంథమునఁగలదు.

యోనియనఁగాఁ దల్లి, బీజమనఁగాఁ దండ్రి. పరిశుద్ధియనఁగా వైదిక సంస్కారము. "వైదిక సంస్కారములం బొందిన తలి దండ్రులకుఁగలిగినట్టియు నెడ తెగక వైదికకర్మముల నాచరించునట్టియు వైశ్యులు మాకుఁ గనుపట్టరే" దని దానియర్థము. యోనిబీజశబ్దములు వ్యవహారభాషయం దశ్లీలములుగాఁ గనుపట్టినను వేదశాస్త్ర వ్యవహారమందు దూష్యములు కావు. "విష్ణుర్యోనిం కల్పయతు; తాసాం బ్రహ్మా మహద్యోని రహంబీజప్రదః పితా" యని శ్రుతిస్మృతులందును ధర్మశాస్త్రములందును వాడుకకలదు. వైశ్యులు కలియుగమున లేరని కొందఱు వాదించఁగాఁ బరాశరస్మృతివ్యాఖ్యాన సమన్వయపూర్వకముగా యథాసంభవధర్మానుష్ఠాతలగు వైశ్యులు కలియుగమునఁ గలరని సిద్ధాంతము చేసిరి. పరిశుద్ధయోని బీజోత్పన్నులు కారనఁగా వైదికసంస్కారములుగల తలిదండ్రులవలనఁ గలిగినవారు కారని యర్థముకాని యొకజాతితల్లికిని మఱియొకజాతితండ్రికిని బుట్టినవారని... కాదు. అట్లైనయెడల వారు వైశ్యులనుటకు వలనుపడదు. ఇప్పటికోమట్లు వైదికధర్మరహితులగు వైశ్యులని యాగ్రంథతాత్పర్యము. "సంకీర్ణా బభూవుః" అని యాగ్రంథమున నొకస్థలమున వ్రాసియున్నారు. దానికి ధర్మసంకర మర్థముకాని వర్ణసంకరము... కాదు. వర్ణసంకరమైనయెడల వారికిఁ బ్రత్యేకనామములే యుండును. అట్లుగాక యబాధితప్రతీతిచే వైశ్యులని వ్యవహరింపఁబడు నీకోమట్లు వైశ్యులనియే యాగ్రంథతాత్పర్యము. యుగాంతరములందుఁ దమకున్నవైనను వేలసంవత్సరములనుంచి నిలిచిపోయిన వేదోక్తక్రియాచరణము నాపస్తంబాది సూత్రవిరుద్ధముగా నవలంబించఁగూడ (దనియు) మూఁడుతరములవఱకు వైదికోపనయనము జరుగనియెడల ద్వాదశవర్షబ్రహ్మచర్యము చేయవలయు (ననియు) ననంతర ముపనయనాధికారము వచ్చు (ననియు) నటుపైని తరమున కొక్కొకసంవ

త్సరము ప్రాయశ్చిత్తము చేసికొనవలె (ననియు) నిప్పటి వైశ్యులకు నూఱుతరములకిందనే వైదికసంస్కారము నిలిచిపోయిన (దనియు) వారు ప్రాయశ్చిత్తము చేసికొని వైదికకర్మముల నవలంబించుటకుఁ దగిన యాధారములు ధర్మశాస్త్రమునఁ గనుపించ (వనియు) వైదికగోత్రములను వేద శాఖలను సంఘమంతయు మఱచిన (దనియు) నిప్పుడు సాహసముచేఁ గల్పనచేసికొని యాచరించుట శ్రేయస్కరముకా (దనియు శ్రీ శృంగగిరి పీఠాధ్యక్షులు) బోధించిరి.

"(కాఁబట్టి) యాగ్రంథము ధర్మమునుజెప్పినదికాని యెవ్వరిని దూషించలే" దని నేను జెప్పితిని. అప్పుడు రా॥ దొడ్డా వెంకటరత్నము మొదలగువారిష్టపడి యాగ్రంథము సులభముగా నందఱకు లభించుటకై పునర్ముద్రణము చేయించి భిక్షులనలిపిరి. గ్రంథపునర్ముద్రణమునకు నేను గారకుఁడనుగాను-అటుపైని మఱికొందఱు కమ్మవారును భిక్షులనలిపిరి. ప్రతిదినము శ్రీ జగద్గురుపీఠ చంద్రమౌళీశ్వరపీఠ సందర్శనమునకు వైశ్యులు రాకుండుటకై గురునిందకులు చేసినప్రయత్నములు వర్ణనాతీతములు. పీఠస్థులు గుంటూరు విడిచి నల్లపాడుకు వెళ్ళునప్పుడు రా॥ దొడ్డా వెంకటరత్నము మొదలగువారలు శ్రీశృంగగిరివారు ప్రకటించినగ్రంథమున కర్థమును మేము సమగ్రముగావినఁగోరితి (మనియు) దీనిని సమగ్రముగా వినినయెడల మావైశ్యులకు నిజము తెలియు (ననియు) గురుధిక్కారపాతకమునకు గుఱికాకుందు (రనియు) గనుక మీరీగ్రంథమును మాకు శ్రవణముచేయించుటకై మీ పండితుల కాజ్ఞయీయవలయు (ననియు) శ్రీవారిని బ్రార్థించిరి. వారికోరికపైని శ్రీవారు "వైశ్యులుకోరినప్రకారము వారి కాగ్రంథమును వినిపింపుఁ" డని నా కాజ్ఞయిచ్చిరి- అప్పుడు సదరువైశ్యుల కోరికప్రకారము శ్రీవారి యాజ్ఞాప్రకారము గుంటూరగ్రహారము శివాలయములోఁ బ్రతిదినము సాయంకాలము 6½ మొదలు 8½ వఱకు షుమారు 500 లకు మించిన మహాజనముఁ బలుమంది పండితులుఁ గల సభలో శ్రీ శృంగగిరివారు ప్రకటించిన "వైశ్యవేదోక్త క్రియాచారవ్యవస్థ" యను గ్రంథము నయిదు దినములు శ్రవణము చేయించితిని- "నేను జెప్పినయర్థములోఁ దప్పులు గనుపించినయెడల

వాని నిరూపించుచు మంచియర్థము జెప్పుఁ" డనికూడఁ బండితులఁ గోరితిని వారిలో నొకపండితుఁడేని నాకు వ్యతిరేకాభిప్రాయము నిచ్చి యుండలేదు-గుంటూరులో సందడికూడను విశేషించి వైశ్యులకందఱి కును నాహ్వానములనంపిరి- కుల (నిర్బంధము) చేత రెండుమూఁడు వందలవఱకే వైశ్యులు వచ్చినట్లు తెలిసినది. ధర్మస్థాపనమునకై శ్రీశృంగగిరివారు గ్రంథమును బ్రకటించిరి. వైశ్యులకోరికపై నే నా గ్రంథమున కర్థము చెప్పితిని.

దూషణపత్రికలు వ్రాసి ప్రకటించినను బీదస్థులు శాంతిభావముతో నుపేక్షించిరి. శృంగగిరివారి తీర్మానము శాస్త్రసిద్ధమైనను దమ కిష్టముకాని యెడల వినకపోవచ్చును. చెప్పుట గురువులకర్తవ్యము-విని యాచరించుట శిష్యులకర్తవ్యము - వారికర్తవ్యము వారు నెఱవేర్చిరి. వైశ్యుల కులదేవతయగు కన్యకాపరమేశ్వరి యగ్నికుండప్రవేశసమయమున వైశ్యబాలురతోఁ గలిపి బలుకుచున్న (దనియు) మీరు వైదిక కర్మముల నాచరించవ (ద్దనియు) సాలంకాయనమున్యుక్తప్రకారము పౌరాణికవిధులచే షోడశకర్మముల నాచరించుకొనుఁ (డనియు) మేనరికము మానకుఁ (డనియు) భాస్కరాచార్యశిష్యులై మెలంగుఁ (డనియు) నాయాజ్ఞ మీఱి వర్తించితిరేని మీ కధఃపతనము కలుగు (ననియు) నాయాజ్ఞాప్రకారము వర్తించిన యెడల మీకు మహైశ్వర్యము కలుగు (ననియు) నిహపరసుఖములు చేకురు (ననియు) బోధించినట్లు సంస్కృతాంధ్రకన్యకాపురాణములలోఁ గలదు. ఆపురాణమును నమ్మని యెడలఁ గన్యకాపరమేశ్వరీ చరిత్రము చెప్ప వేఱుగ్రంథమే లేదు. ఇప్పటికిని గన్యకాపరమేశ్వరి కాలయములు కట్టించి పూజించు వైశ్యులు కన్యకాపరమేశ్వరి యాజ్ఞను మీఱి వేదోక్తసంస్కారముల నవలంబించుటయు నాపస్తంబాదిస్మృతుల నాదరించి వర్తించుటయు యుక్తముగాఁ గనుపట్టదు- కులదేవతాజ్ఞను స్మృతికర్తల యాజ్ఞను జగద్గురువుల యాజ్ఞను మీఱి వర్తించినవారు తమ సుకృతదుష్కృతములకు వారే బాధ్యులగుదురు-ఇతరుల కేమాత్రము లాభనష్టములుండవు. వైశ్యుల హితముకై ధర్మమును జెప్పుదురు. ఇప్పటివైశ్యులు కొందఱు వేదోక్తక్రియాచరణమునందుఁ బట్టుదలకలవారలు - శృంగగిరి

వారు వీరి కనుకూలముగాఁ దీర్మానము చెప్పలేరు. అటులఁజెప్పక పోవుటకు ద్వేషము కారణముకాదు. లోకోపకారకమగు నిట్టిసంఘముపై దయాళువులకు ద్వేష మేలకలుగును? శాస్త్రనియమమే దీనికిఁ గారణము. దానినిబట్టి శృంగగిరివారు తమ్ము దూషించినట్లు గ్రహించిరి-అది పొరపాటని నా యభిప్రాయము. ఇంక నొక యుదాహరణము.

[illegible] సంవత్సరముల నాఁడు [illegible] యుమ కేశ్వరస్వామికిఁ గోటకేతిభూపాలుఁడు సత్రైపల్లి యుప్పుపాడు చింతపల్లి యను గ్రామముల నగ్రహారములుగా నిచ్చెను. శ్లో॥ సత్రైనపల్లీం పాద్రిదిశ దుప్పలపాడుంచ చింతపల్లించ - యను శిలాశాసన మిప్పటికిని గలదు. అయినను నేపరిభుత్వములోనవో యాయగ్రహారములు స్వామివారి (యనుభవము) లోనుండి నూఱులవత్సరముల నాఁడే తొలఁగిపోయినవి. ఇప్పుడయ్యవి స్వామికిఁ జెందవలెనని వ్యవహరించినయెడల న్యాయమూర్తి వారు నిర్ణయించెదరా? వ్యవహారశాస్త్ర మంగీకరించినట్లుగా వారటుల తీర్మానించఁజాలరు. అంతమాత్రముచే వారిని దూషింపవచ్చునా? దూషించుట తప్పు. అటులే [illegible] క్రిందట లోపించిన వైదిక క్రియల నిప్పుడు తిరిగి యవలంబించుటకుఁ దగినశాస్త్రములు మాకుఁ గనిపించలేదుగనుకఁ దమ తండ్రితాతల యాచారమును గులదేవత యాజ్ఞను ననుసరించి పురాణధర్మముల నాచరించవలసినదని తీర్మానము చెప్పిన శ్రీశృంగగిరి స్వామివారు తమ్ము దూషించిరని భావించుట న్యాయ్యమగునా? కాదు. [illegible] [illegible] స్త్రీ[illegible] ప్రయత్నములో సంఘమును నిర్బంధించుటయుఁ బాప కార్యమను సంగతి " గురో రనిష్టాచరణం జ్ఞానాయుష్యత్రికారణా" మని సూతసంహిత చెప్పుచున్నదిగాన శృంగగిరిస్వామివారు గాని పుష్పగిరివారుగాని నేనుగాని వైశ్యుల నెంతమాత్రము దూషించియుండలేము. శ్రీశృంగ

గిరివారు ధర్మనిర్ణయముచేసి గ్రంథమును బ్రకటించిరి. వైశ్యుల ప్రార్థనను శ్రీపుష్పగిరివారి యాజ్ఞను ననుసరించి నేనాగ్రంథమున కర్థము చెప్పితిని. క్షాత్రప్రాభవము తగ్గిననాఁటినుండి దేవబ్రాహ్మణ కార్యార్థమై తమ యావచ్ఛక్తుల నుపయోగించి వేదశాస్త్రసంరక్షణ మునకు మహోపకారమాచరించినట్టియు నిప్పటికి సత్కార్యములకు సహాయముచేయు నట్టియు వైశ్యసంఘమందు నా కేమాత్రము ద్వేషభావముగాని యనాదరముగాని లేదు. సంపూర్ణకృతజ్ఞతయే కలదు. వారు ధన్యులనియే నాయభిప్రాయము. సిరాము రాజన్న ధనపాల రాజన్న కామిసెట్టి గోవిందు దుండిగల్ల భోగయ్య మొదలగు ప్రాచీన వైశ్యశిఖామణులు మహాసంపన్నులు, ప్రాజ్ఞులు-పండితకల్పులు.

అట్టివారుకూడ నీధర్మరహస్యములఁ దెలిసికొనియే "యేనైవ పితరో యాతా యేన యాతాః పితామహాః, తేన యాయాత్సతాం మార్గం తేనయాస్య న్నరిష్యతి" యను మనుస్మృతిప్రకారము పురాణోక్తవిధుల నాచరించుచు బ్రాహ్మణులచే మహాక్రతువుల నాచరింపఁజేసి తత్ఫలభాగభాక్కులైరి. కన్యకాపరమేశ్వరి యాజ్ఞ ముఖ్యముగాఁ బాటింపఁదగినదిగాన వైశ్యమహాశయులీనిజమును గ్రహించి శాంతచిత్తులై పూర్వమువలె గురుదేవబ్రాహ్మణభక్తులై తదాశీః పాత్రులగుచుఁ గీర్తిసుకృతముల నందుదురుగాకయని పరమేశ్వరుని బ్రార్థించుచు సదుద్దేశముతో నీవ్యాసమును వ్రాసితిని. ఇంతేగా నిజము చెప్పినను సంతసించనివారిని బ్రహ్మదేవుఁడైనను రంజింపఁజేయఁ లేఁడు. శ్లో॥ జ్ఞానలవదుర్విదగ్ధం బ్రహ్మాపి నరం న రంజయతి ॥ యని భర్తృహరి పలికెనుగనుక నేను వైశ్యులకుఁగాని మఱియొకరికిఁగాని యాచరించిన యపకార మేమియు లేదు.

ప్రకటన

బ్రహ్మశ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి చయనులుగారు మన దేశమందేకాక ద్రావిడ కర్నాటక మహారాష్ట్రాది దేశములందుఁగూడఁ ప్రసిద్ధివడసిన పండితులు. వీరికిఁ దర్క-వేదాంతమీమాంసాధర్మశాస్త్రములందుఁ బరిశ్రమము హెచ్చుగాఁ గలదని మనదేశపుఁ బండితులే యంగీకరించియున్నారు. ఆబాల్యము వైదికధర్మోద్ధరణమునకై కంకణము కట్టుకొని యనేకశ్రమములకోర్చి వైదికధర్మమున కాపత్తు రానున్న సమయములయందా యా మహాపండిత సభలలో మహాపండితుల నెదిరించి శ్రుతివిహితమయిన సిద్ధాంతము నంగీకరింపఁ జేయుచు నెల్లెడల విజయముఁగాంచి మహాతేజస్సుతో వెలుగుచున్న యీ మహానుభావుని ఖ్యాతి యాంధ్రదేశమున నెఱుంగనివారు లేరు. ౧. ఇంకను వీరుసుమారు ౧౫౦౦ మంది పండితులుగల యుజ్జాము మహాసభలోఁ జతుశ్శాస్త్రపండితులై మహామహోపాధ్యాయ బిరుదము వహించి ధర్మవిరుద్ధమైన రజస్వలావివాహ ముపాదేయముగాఁ జేయఁజూచు బ్రి॥ తాతారాయఁడుశాస్త్రులుగారి వాదమును ఖండించువారు లేక పండితులందఱును విచారించుసమయమునఁ దద్వాదమును ఖండించి జయమునొందియున్నవారు. ౨. శ్రీగోవిందనాయకుగారిచే వేపర్లలో గావింపఁబడిన మహాసప్తాహమున 200 మంది శాస్త్రపండితులుగల మహాసభయందు విశిష్టాద్వైతమును గుదుంకెండఁజేసి యద్వైతమును సిద్ధాంతమును జేసిన మహాధీరులు. ౩. సుమారు 30 సం॥ నాఁడు గుంటూరులో డిస్ట్రిక్టుమున్సిఫుగా నుండిన విశ్వనాథయ్యరుగారిచే

సంఘమునఁ బ్రవేశపెట్టి వ్యాపింపఁజేయ నుద్దేశింపఁబడిన విధవా వివాహము నియ్యది లోకోపద్రవకారియని ఘోషించు మహాజనుల ప్రార్థనపై మహాసభలుగావించి యావాదమును ఖండించి యాప్రచారము నాపివేసిన ధీశాలురు. ౪. శాస్త్రాచారములకు విరుద్ధముగా నేక ప్రాయశ్చిత్త పశూపాలంభములతోఁ గొప్పాకగ్రామమున నగ్నిష్టోమ మాచరింపఁబడినప్పుడనేకవ్యయప్రయాసల కోర్చి యాసేతుహిమాచలముఁ గల యనేకపండితుల రావించి బెజవాడ నగరమున మహాసభ కూర్చి యందు ద్విపశువాదమునే సిద్ధాంతీకరింపఁ జేసిన కార్యశూరులు. ౫. బ్రాహ్మణవిశ్వబ్రాహ్మణ మతకలహములు కోర్టుల కెక్కుట తటస్థించినప్పుడు జడ్జీకోర్టువారి తీర్మానమున సహితము ప్రామాణికులుగాఁ గనఁబఱుపఁ బడిన ధర్మవిదులు.

ఇచ్చటనచ్చట ననవేల. ఎచ్చట మతకలహములు వ్యాపించినను నెచ్చట ధర్మనిర్ణయము కావలసివచ్చినను దేశజనులేకాక దేశగురువులు (పీఠాధిపతులు) నైతము వీరిరాక నెదురుచూచుచుండుట లోకవిదితము. సంస్కృతాంధ్రప్రాణభాషా కోవిదులైన రాజకీయోన్నతోద్యోగ ప్రముఖానేక మహాపురుషులచేఁ బిలిపింపఁబడి యనేకమహాసభలలో వేదాంతోపన్యాసములిచ్చి తమ సద్బోధలచేఁ బెక్కండ్ర శాస్త్రాచారదూరులగు నవనాగరికుల సత్పథమునకుఁ ద్రిప్పుచుండుటయేకాక శతాధికవిద్వాంసులచేతనే భాష్యశాంతి చేయించియున్న మహాపండితులు. ఇట్టిమహామహులు కనుకనే శ్రీపుష్పగిరిపీఠాధిపతులు శిష్యులడుగు ధర్మసందేహములు దీర్ప వీరిని నియోజించుచుండుటయు వారియాజ్ఞ శిరసావహించి వీరు తద్విచికిత్స దీర్చుచుండుటయుఁ దటస్థించుచున్నది. అటులే గుంటూరుపురమహాసభలలో వైశ్యులకోరిక ననుసరించి శ్రీపుష్పగిరి పీఠాధిపతు లిచ్చినయాజ్ఞాప్రకార మీచయనులు

గారు శ్రీశృంగగిరి పీఠాధిపతులు ప్రకటించియున్న 'వైశ్యవేదోక్త క్రియాచార వ్యవస్థ' యనుగ్రంథమున కర్థము చెప్పిరి. ఈయర్థవివరణము వైశ్యసంఘముచే నాహ్వానింపఁబడిన యనేక పండితులుఁ బౌరులుఁ గల సభలలోనిదిగాని యెచ్చటనో చాటున జరుపఁబడినది కాదు. అట్టిదానిని వారు పక్షపాతముచేఁగాని వైశ్యుల దూషించుటకుఁగాని చేసిరని చెప్పుట కెంతమాత్రము నవకాశముండదు. ధర్మశాస్త్రమున కొకరియందు దయయు నొకరియం దాగ్రహము నుండదు. దేశాచారము ననుసరించి కాని వ్యక్తుల కనుకూలముగాఁగాని యది చెప్పలేదని యనుకొనుట హాస్యాస్పదము. ఎవరియిష్టమువచ్చినట్లు వారికి బ్రవర్తింపనిచ్చునది ధర్మశాస్త్రమే కానేరదు. అట్టిది ప్రయోజనకారియుఁ గాఁజాలదు. గుంటూరు పురమహాసభలలో శ్రీచయనులుగారిచేఁ జేయఁబడినయర్థవివరణమునఁ గొందఱు వైశ్యులు భిన్నాభిప్రాయులు కావచ్చును. అట్టివారు శాంతమనస్కులై తగుపండితులఁ గూర్చి, యాహ్వానితసభకు శ్రీచయనులుగారిని రావించి వారియర్థమును బూర్వపక్షము చేయుటయు నట్టిపూర్వపక్షసిద్ధాంతములపైఁ గావింపఁబడిన నిర్ణయము నంగీకరించుటయు విధియైయున్నది.

అట్లుచేయక యేతుంటరులనో ప్రేరేపించి కరపత్రములమూలమునఁ గసిదీఱ శ్రీచయనులుగారిని హీనజాతులుగూడఁ దిట్టుకొననితిట్లు తిట్టించుటతో సంతృప్తిఁ జెందుచున్నారనివినుట కెంతయు విచారమగుచున్నది. ఆతుంటరిని ప్రేరేచి వైశ్యులలోని యేకొంతమందియొ తిట్టించినను వైశ్యసంఘమున కంతకును గళంక మాపాదింపకపోదు- చయనులుగారు చేసినయర్థవివరణమునకుఁ బూర్వపక్షమును గాఁజాలదు- నిన్నఁగాక మొన్న గుంటూరు కొత్తపేటశివాలయ ధర్మకర్తృత్వవిషయమునం మహారాజశ్రీ నడింపల్లి నరసింహారావుగారికిని వైశ్యులకునునడచిన

సివిల్ కేసున శ్రీచయనులుగారి నిర్ణయము ధర్మబద్ధమగువాదము చేయుచున్న వైశ్యుల కనుకూలమైయుండుట వారికే విదితము. అట్టిచయనులుగా రింతలోనే వైశ్యసంఘమునంతను నిందించుచుఁ బక్షపాతముతో గుంటూరుసభయం దర్థవివరణము గావించిరని తలంచుట హాస్యాస్పదము-వీ రెంతతిట్టించినను శ్రీశృంగగిరిపీఠాధిపతుల వైశ్యవేదోక్తక్రియాచార వ్యవస్థకు శ్రీచయనులుగారు చెప్పిన యర్థ మట్లే నిలిచియుండునుగాని ఖండితముకాఁజాలదు. నిశ్చయముగా వైశ్యసోదరుల కభిప్రాయ భేదమున్నచో నిప్పటికైనను బశ్చాత్తప్తులై తగుపండితులఁగూర్చి శ్రీచయనులుగారిముఖమునఁ దమసంశయములఁ దీర్చుకొందురుగాక. ఈతుంటరివ్రాంతల కభియోగము తెండని కొందఱు పెద్దమనుష్యులు శ్రీచయనులుగారిని ప్రేరేచుచున్నట్లు తెలియవచ్చెడిని. కాని యెంతకాలమునుండియో యెంతగానో ప్రకటింపఁబడియెడి యీనీచపువ్రాంతల కెన్నఁడుఁ బ్రత్యుత్తరమైననీయక ఘనమార్గమున నిలిచియున్న శ్రీచయనులుగా రందులకు సమ్మతింపకుండుటయే వారిఖ్యాతికి మఱింతయుద్దీపకము.

హితవాది.

1000. చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు. 1—8—26.

లగునద్భుతములు జరిగెను. నకులసహదేవుల జన్మకాలమున వీర లశ్వినీదేవతలతో సములగుదురని యశరీరవాణి పలికెను. ఆదిపర్వము అధ్యాయము ౧౧౫, శ్లో॥ యస్మిన్నహాని దుర్ధర్షో జజ్ఞే దుర్యోధన స్తదా । తస్మిన్నేవ మహాబాహు ర్జజ్ఞే భీమోపి వీర్యవాన్॥ స జాతమాత్ర ఏవాథ ధృతరాష్ట్రసుతో నృప। రాసభారావసదృశం రరావచ ననాదచ। తం ఖరాః ప్రత్యభాషంత గృధ్రగోమాయువాయసాః। వాతాశ్చ ప్రవవుశ్చాపి దిగ్దాహ శ్చాభవ త్తదా॥ దుర్యోధనుఁడు పుట్టుటతోడనే గర్దభమువలె నఱచెను. దానికి గర్దభములు కాకులు నక్కలు గృధ్రములుగూడఁ ప్రతిధ్వనిచేసినవాయెను. అప్పుడు ధృతరాష్ట్రుఁడు భీతుఁడై బ్రాహ్మణుల నడుగఁగా శ్లో॥ వ్యక్తం కులాన్తకరణో భవితైష సుత స్తవ॥ నీకుమారుఁడు కులాంతకరుఁడగునని చెప్పిరి. అపుడుకుమారుని బరిత్యజించుమని భీష్మాదులు చెప్పినను బుత్రప్రేమచే ధృతరాష్ట్రుఁడు పరిత్యజించకపోయె ననివర్ణింపఁబడినది. దీనినిబట్టి పాండవులు ధార్మికులనియు దుర్యోధనుఁడు దుష్టుఁడనియు వ్యక్తమగుచున్నది. ధర్మజభీమార్జున జన్మానంతరము మాద్రి సంతానార్థినియై కుంతితోఁజెప్పి తనకు సంతానలాభము కలుగఁజేయుమని పాండురాజును వేఁడెను. అపుడు పాండురా జాజ్ఞాప్రకారము కుంతి మాద్రికి మంత్రముల నుపదేశించెను. అశ్వినీదేవతల ప్రసాదమున మాద్రికి నకులసహదేవులు జన్మించిరి. ఆదిపర్వము : అధ్యాయము ౧౨౪, శ్లో॥ యది త్వపత్యసంతానం కుంతిరాజసుతా మయి। కుర్యాదనుగ్రహో మే స్యా త్తవచాపి హితం భవేత్॥ సంరంభోహి సపత్నిత్వాత్ వక్తుం కుంతిసుతాంప్రతి। యదితు త్వం ప్రసన్నో మే స్వయమేనాం ప్రచోదయ॥ పాండుః- సా త్వం మాద్రీం ప్లవేనేవ తారయైనా మనిందితే। అపత్యసంవిభాగేన పరాం కీర్తి మవాప్నుహి॥ ఈ

శ్లోకము లీయర్థము చెప్పెను. పాండురాజు దేవతాప్రసాదమున సంతానముగనిన కుంతిని " అనింద్యతే " యెద్దోషములు లేనిదానా? యని సంబోధించెను. ఇప్పటినవనాగరిక పండితు లాసాధ్విని నిందితురాలనిదూరుచుండు టాశ్చర్యకరము. సవతి తన్ను దూషించునని యామె కిద్దర నంటగట్టినదని వీరు వ్రాసినది సరికాదు. తాను ముప్పురిని గామపరతంత్రతచేఁ గట్టుకొనలేదు. మాద్రి కిద్దరిని దనంతటఁ దా నంటగట్టను లేదు. ఈరెండును భర్త్రాజ్ఞాప్రకారము జరిగినవి. భర్త్రాజ్ఞాప్రకారము జరిగిన యెట్టి కార్యమును బతివ్రతలకు దోషావహము కానేరదు.

మన్త్రాహూతుఁడై సూర్యుఁడు మానవరూపముతో వచ్చుట యద్భుతము. సహజకవచకుండలుఁడగు శిశువు కలుగుటయు నద్భుతము. " ఇది యసత్యము. కర్ణుఁడు కుంతికి వ్యభిచారదోషముచేఁ గలిగెను. కవచకుండలములు సహజములుకా"వని యంటిమేని గవచకుండలముల నింద్రుఁడు ఛేదించి యిమ్మనికోరినకథ యసత్య మనవలసివచ్చును. అది యసత్యమగునెడల నింద్రుఁ డేకవీరఘాతినియగు శక్తి నిచ్చినకథ యసత్యమనవలసివచ్చు. అది యసత్యమగునెడల ఘటోత్కచవధ యసత్య మనవలసివచ్చును. ఇటుల నన్యోన్యసంబంధములుగల భారతకథ లన్నియు నించుమించుగా నసత్యములనవలసివచ్చును. కనుక దేవతామహిమల నంగీకరించనివారలు భారతము కేవలకల్పనాకథ యని వదలుటయే మంచిపని. లేదా జన్మాంతరభాగ్యమున నాస్తిక్యము కలిగియుండెనా యథావచనము వారివారిమహిమలనుఁ బవిత్రతను నంగీకరించుట యుక్తము. ఉభయభ్రంశము మంచిపనికాదు.

మాద్రీవివాహకథ యాదిపర్వము ౧౧౩-వ యధ్యాయమున నిటుల వర్ణింపఁబడినది. భీష్మాచార్యుఁడు కుంతీవివాహానంతరము పాండుమహారాజునకు రెండవవివాహముకూడఁ జేయఁదలఁచి నీచెల్లెలిని బాండురాజున కియవలయును, మీకును మాకును సంబంధము

యుక్తరూపముగ నుండునని శల్యు నడిగెను. అప్పుడు శల్యుఁడు వరుని వలన ధనము గ్రహించి కన్యనిచ్చుట మా కులాచారము, ఆయాచారము మంచిదైనను జెడుదైనను నే నతిక్రమింపఁజాల నని బనులు చెప్పెను. అపుడు భీష్ముఁడు, శ్లో॥ విదితేయంచ తే శల్య మర్యాదా సాధుసత్తమ। ఇత్యుక్త్వా స మహాతేజా శ్శాతకుంభం కృతాకృతం ॥ రత్నానిచ విచిత్రాణి శల్యాయాదాత్సహస్రశః। తత్ప్రగృహ్య ధనం సర్వం శల్యస్సంప్రీతమానసః॥ దదౌ తాం సమలంకృత్య స్వసారం కౌరవర్షభే। (సాధుసత్తముఁడవగు శల్యుఁడా! మీ కులమర్యాద నాకుఁ దెలియునని పలికి మహాధనమును విచిత్రములగు రత్నములను నిచ్చెను. అపుడు శల్యుఁడు సంప్రీతుఁడై యలంకృతురాలగు మాద్రిని భీష్మున కధీనముచేసెను.) అని వర్ణింపఁబడినది. భీష్మునకు భయపడి కులహీనుఁడగు పాండురాజునకుఁ జెల్లెలి నిచ్చెనని చెప్పనెడలఁ గన్యాశుల్కస్వీకారము మా కులాచారమని చెప్పి ధనము స్వీకరించి కన్యనిచ్చుట యెటుల ఘటించును? శూరాగ్రేసరుఁడును సత్కులీనుఁడు నగు శల్యుఁడు పాండురాజు కులహీనుఁడు గనుక నేను గన్య నీయనని చెప్పి యుద్ధము నే చేసియుండును. అట్లు చేయక సంప్రీతమానసుఁడై కన్యనిచ్చెనని చెప్పఁబడినందున వీరి కల్పనలు కుకల్పనలనుటకు సంశయము లేదు.

ద్రౌపదీవృత్తాంతము:—ద్రుపదుఁడు ద్రోణశిష్యుఁడగునర్జునునిచేఁ బరాభూతుఁడై యర్జునున కీయఁదగిన సకలసద్గుణవతియగు కన్యయు ద్రోణుని సంహరింపఁదగిన కుమారుఁడును గలుగవలెనని నొకయాగము చేసెను. హోమకుండమునుండి ద్రౌపదీధృష్టద్యుమ్ను లావిర్భవించిరి. ఇట్టివీరు గూఢోత్పన్నులైనయెడల నాకాలపుఁగులీనులు వీరి నాక్షేపించియుందురు. అట్టియాక్షేపము లేగ్రంథమునను లేవు. వీరు పవిత్రులనియే వర్ణింపఁబడినది. మత్స్యయంత్రభేదనముచే ద్రౌపదిని గెలిచి యామెను దోడుకొని తమనివాసస్థానమునకు వచ్చి తల్లీ భిక్ష

తెచ్చితిమని పాండవులు చెప్పిరి. అపుడాకుంతి మీరందఱుభిక్షను సమముగా భుజింపుఁడని ప్రత్యుత్తరమిచ్చెను. అనంతరము కుంతి ద్రౌపదిని జూచి యయ్యయో యొక్కస్త్రీని బలువురు సమముగాననుభవించుట యెట్లు? నావాక్య మసత్యమగునేయని శంకించెను. నేనెన్నఁడు ననృతము పలికియుండలేదు. దైవసంకల్ప మటులే యుండియుండుననియుఁ బలికెను. అనంతరము ద్రుపదమహారాజు ధర్మజునితో నీవు ద్రౌపదిని వివాహమాడుము; లేదా మీయయిదుగురిలో నెవ్వరో యొకరు వివాహమాడుఁడని పలికెను. అపుడు ధర్మజుఁడు శ్లో॥ సర్వేషాం మహిషీ రాజన్ ద్రౌపదీ నో భవిష్యతి ఏవం ప్రవ్యాహృతం పూర్వం మమమాత్రా విశాంపతే!॥ ఏష న స్సమయో రాజన్ రత్నస్య సహభోజనం నచ తం హాతు మిచ్ఛామ స్సమయం నృపసత్తమ!॥ సర్వేషాం ధర్మతః కృష్ణా మహిషీ నోభవిష్యతి। ఆనుపూర్వ్యేణ సర్వేషాంగృహ్ణాతుజ్వలనేకరాన్॥ ద్రౌపది మాకందఱకు భార్యయగును. మాతల్లి సమముగాభుజింపుఁడని యాజ్ఞనొసంగెను. నీపుత్రిక రత్నభూతమైనది. రత్నమును సమముగా భుజించుటకు మాయొడంబడిక. కాన మేమందఱము ద్రౌపదిని వివాహమాడెదమని ప్రత్యుత్తరమిచ్చెను. అపుడు ద్రుపదుఁడు శ్లో॥ ఏకస్యా బహ్వ్యో విహితా మహిష్యః కురునందన! నైకస్యా బహవః పుంస శ్శ్రూయంతే పతయః క్వచిత్॥లోకవేదవిరుద్ధం త్వం నాధర్మం ధర్మవిచ్ఛుచిః కర్తు మర్హసి కౌంతేయ కస్మాత్తే బుద్ధి రీదృశీ॥ (ఒక పురుషునకు బహుభార్యలుండుటకలదు. ఒక్కస్త్రీకనేకులుభర్తలగుట గానము. లోకవేదవిరుద్ధమగు నిట్టియధర్మకార్యమును నీవేలచేయఁబూనితి) వని ద్రుపదుఁడు ధర్మజునితో ననెను.

అపుడు ధర్మరాజు శ్లో॥ సూక్ష్మో ధర్మో మహారాజ నాస్య విద్మో వయం గతిం పూర్వేషా మానుపూర్వ్యేణ యాతం వర్త్మాను

యామహే॥ నమేవాగనృతం ప్రాహ నాధర్మే ధీయతే మనః ఏవంచైవ వదత్యంబా మమచైతన్మనోగతం॥ ఏష ధర్మో ధ్రువో రాజన్ చరైన మవి చారయన్ మాచశంకా తత్రితేస్యాత్కథంచిదపిపార్థివ॥ధర్మముసూక్ష్మమైనది. దానిరహస్యమును మనము కనుగొనఁజాలము. పూర్వీకులు పోయినమార్గమున మనముపోయెదము. నావాక్కనృతము నెప్పుడుఁ బలికియుండలేదు. అధర్మమందు నామనస్సు ప్రవేశించదు. మాతల్లియు నిటులనే యాజ్ఞయిచ్చెను. ఇదియేధర్మమని ధర్మజుఁడుపలికెను. ఇక్కడ "పూర్వేషా మానుపూర్వ్యేణ ; యాతం వర్త్మానుయామహే" యనియనుటవలనఁ డిబేటుదేశమందొక్కతె యనేకుల వివాహమాడుట యాచారముకలదనియు నాదేశమందుఁబెరిఁగినధర్మజున కది యలవాటుపడెననియు వ్రాయుట సాహసము. మాతాజ్ఞాపరిపాలన చేయుటయే పూర్వాచారమని ధర్మరాజు తాత్పర్యము. దానినే "ఏవంచైవ వదత్యంబా" యని వివరించెను. పూర్వమిట్టియాచార మెప్పుడును లేదనుటకు "శ్లో॥ శ్రూయతేహిపురాణేపి జటిలానామగౌతమీ ఋషీనధ్యాసితవతీ సప్త ధర్మభృతాంవర। తథైవ మునిజా వార్క్షీ తపోభి ర్భావితాత్మనః సంగతాభూ ద్దశ భ్రాతౄ నేకనామ్నః ప్రచేతసః॥ అని గౌతమియొక్కయు వార్క్షియొక్కయుబహుపురుష వివాహమును బూర్వాచారముగా ధర్మజుఁడు నిరూపించెను. సర్వజనసాధారణమగు నాచారమును మాని క్వాచిత్కమగు పూర్వులయాచారమునే యేల గ్రహింపవలెనని శంకకలుగఁగా శ్లో॥ గురోర్హివచనం ప్రాహు ర్ధర్మ్యం ధర్మజ్ఞసత్తమ గురూణాంచైవసర్వేషాం మాతాపరమకోగురుః॥ సాచాప్యుక్తవతీవాచం భైక్షవద్భుజ్యతామితి తస్మాదేత దహం మన్యే పరం ధర్మం ద్విజోత్తమ! గురువచన పరిపాలనము ధర్మము. గురువులలో నెల్లఁ దల్లి పరమగురువు. ఆయమ మమ్మును సమముగా భుజింపుఁడని యాజ్ఞయొసంగినది. కనుక నిది ధర్మమని ధర్మజుఁడునుడివెను. అప్పుడు

వ్యాసమహర్షి ద్రౌపదీపూర్వజన్మవృత్తాంతము పంచేంద్రోపాఖ్యానము మొదలగుగాథలు చెప్పి ద్రౌపదిని బంచపాండవులు వివాహమాడునట్లు చేసెను. ఇట్లు శాస్త్రచర్చాపూర్వకముగా జరిగిన ద్రౌపదీవివాహ మధర్మమెట్లగును? ద్రౌపది వివాహమాడినపతుల విడనాడి మనసులోనైనఁ బరపురుషుని బ్రేమించినయెడల నసాధ్వియగుఁగాని యటుగాక వివాహమాడినపతులతో మెలంగి వారికి మహావిపత్తులు సంభవించినసమయమునఁగూడ వారిని విడనాడక యరణ్యాజ్ఞాత వాసములలో నానావిధశ్రమలం బొందిన పతివ్రతాశిరోమణిని స్వైరిణులతోఁబోల్చి దూషించుట పాపకార్యము. ఒకపురుషుఁడు పలువురు భార్యల వివాహమాడి వారితో సుఖముగా వర్తించినను స్వైరచారి యెటులగాఁడో అటులనే గుర్వాజ్ఞాప్రకారము పలువురుభర్తల వివాహమాడి వారితో మెలంగిన ద్రౌపది వ్యభిచారిణి కానేరదు. టిబేటుదేశమందుఁగూడ నేకకాలమున నొక్కతె పలువురు భర్తల వివాహమాడుట మేము వినియుండలేదు. ద్రౌపది పాండవుల ప్రోత్సాహపఱచుటకు, శ్లో॥ యదిభీమార్జునౌ కృష్ణ కృపణౌ సంధికాముకౌ పితామే యోత్స్యతే వృద్ధ స్సహపుత్రై ర్మహారథైః॥ పంచచైవ మహావీరాః పుత్రా మే మధుసూదన! అభిమన్యుం పురస్కృత్య యోత్స్యంతే కురుభిస్సహ॥

భీమార్జునులు సంధినిగోరి యుద్ధముచేయఁబోకున్నను మాతండ్రియు నాసహోదరులును నభిమన్యుఁడును నాకొఱకు యుద్ధముచేయుదురని పలికెను. ఇంతమాత్రమున భర్తల నిరాకరించెనని తలంచఁగూడదు. తన్నరణ్యమునకుఁ దోడ్కొని పోవుటకై సీత, శ్లో॥ కింత్వామన్యత వైదేహః పితా మే మిథిలాధిపః। రామజామాతరం ప్రాప్య స్త్రియం పురుషవిగ్రహం॥ పురుషవిగ్రహముధరించిన స్త్రీకి మా

తండ్రి నన్నిచ్చి పెండ్లిచేసెననిపలికెను. అంతమాత్రముచే సీత భర్తను దూషించెననఁజెల్లదుగదా ! అటులనే ద్రౌపదీవాక్యములు ప్రోత్సాహకములుగాని దూషణములుకావు. ద్రౌపదీవస్త్రాపహరణకథ యసత్యమని మీరు సాహసముతో వ్రాసిరి. ఏల యసత్యముకావలెను ? దుర్యోధనునియందు దార్ష్ట్యము లేకనా ? కృష్ణునియందు బహువస్త్రప్రదానమహిమ లేకనా ? దుర్యోధనోరుభంగానంతరము భీముఁడు

శ్లో॥ రజస్వలాం ద్రౌపదీమానయన్ యే యేచాప్యకుర్వన్త సద స్యవస్త్రాం తాన్ పశ్యధ్వం పాండవై ర్ధార్తరాష్ట్రాన్ రణే హతాం స్తపసా యాజ్ఞసేన్యాః॥ అని శల్యపర్వమునఁగూడ ద్రౌపదీవస్త్రాపహరణమును కౌరవులు చేసినట్లు వర్ణింపఁబడినది. గ్రంథాన్తరమునఁ గేశగ్రహణమాత్రమే యుదాహరింపఁబడినదంటిరేని "నహీక్వచి దశ్రవణ మన్యత్రశ్రుతం వారయతి " అను న్యాయప్రకారమున నొకచోఁ జెప్పఁబడక పోయినంతమాత్రమున మఱియొకస్థలమునఁ జెప్పఁబడిన వృత్తాన్త మసత్యమనఁజెల్లదు. శ్రీకృష్ణమహిమలం దవిశ్వాస మున్నయెడల విశ్వరూపసందర్శన దుర్వాసస్తృప్తి సైంధవవధసమయ సూర్యమండలపిధానాదు లన్నియు నసత్యములే యననగును. కనుక భారతమంతయు నసత్య మనవలసివచ్చును. దుర్యోధనసంబంధివృత్తాన్తము సత్యము; శ్రీకృష్ణద్రౌపద్యాది వృత్తాన్త మసత్య మనుటకుఁ దగినంత హేతువు కనుపించదు. అపుడు 'మూలచ్ఛేదీ తవ పాండిత్యప్రకర్షః' అనునట్లుండును. అగ్నికుండమునుండి స్త్రీపురుషు లుద్భవించుటయు నద్భుతము. హోమకుండమునుండి యజ్ఞపురుషుఁడు పాయసము తెచ్చి యిచ్చుటయు నద్భుతము.

ఆ కథను నమ్మనియెడల రామాయణ మసత్యము. ఈ కథను నమ్మనియెడల భారత మసత్యము. లోకోత్తరులగు మహనీయులచరితము నస్మదాదులవృత్తాన్తముతోఁ బోల్చి విమర్శించుట యుక్తము

కాదు. సకలపాపనివర్తకురాలగు గంగచే వరింపఁబడిన శంతనుఁడు వరించిన సత్యవతిచారిత్రము పవిత్రమనుటకు సంశయింపఁబని లేదు. ఇటుల సత్యవతీకుంతీ ద్రౌపదులు మహాపతివ్రతలని విఖ్యాతిఁ జెంది యుండఁగా వారిని దూషించుట యుక్తముగాదు. పాండవద్రౌపద్యాదులు ప్రకృతివిరుద్ధజన్మముకలవారలు. దుర్యోధనుఁ డట్టివాఁడు కాఁడు గనుక దుర్యోధనాదులపై వ్యాసమహర్షికి ద్వేషముకల దనివ్రాయుటయు నసంగతము. అంగుష్ఠపరిమితములగు మాంసఖండముల ఘృతకుంభములలో నుంచుటయు జలసేకముచేత నా మాంసఖండములు మానుషశిశువులుగాఁ బరిణమించుటయుఁ బ్రకృతి విరుద్ధము. గనుక దుర్యోధనుఁడును బ్రకృతివిరుద్ధజన్మముగలవాఁడే. ధృతరాష్ట్రపాండురాజు లిరువురుఁ దనసంతానమైనప్పుడు వ్యాసమహర్షికి పాండవులపై ననురాగముధార్తరాష్ట్రులపై ననాదరముఁ గలుగుటకు వారి సదసత్ప్రవర్తనములే హేతువులుకాని యితరకారణములు సంభవించవు.

4 కర్ణోత్పత్తి యాదిపర్వమున సంక్షేపముగా వర్ణింపఁబడినది. ఆరణ్యపర్వమున విస్తీర్ణముగా వర్ణింపఁబడెను. ఆదిపర్వమున సద్యోగర్భజనితుఁడని చెప్పఁబడలేదు. సహజకవచకుండలుఁడగు కర్ణుఁడు దశమమాసముననే కలిగెనని యారణ్యపర్వమునుబట్టి నిర్ణయింప వచ్చును.

5 శ్లో॥ బాలగ్రహస్తత్ర విచిన్వతీ శిశూన్ యదృచ్ఛయానందగృహేఽసదంతకం। బాలం ప్రతిచ్ఛన్ననిజోరుతేజసం దదర్శ తం చాగ్నిమివాహితంభసి ॥ అని శ్రీభాగవతమునఁ జెప్పఁబడియున్నందునఁ బూతనాదులు బాలగ్రహములనుట సత్యము. నారాయణుఁడు కృష్ణుఁడై యవతరించఁగాఁ గంసపక్షపాతులగు పూతనాదులు మాయారూపమును ధరించి శ్రీకృష్ణుని వధించుటకు వచ్చుటయు సర్వజ్ఞుఁడగు శ్రీకృష్ణుఁడా సంగతి గుఱుతెఱింగి వారినే వధించుటయు వర్ణింపఁబడినది. లోక

సురపతి! యూలు పాలనిడఁ జూడవు పోషితమయ్యె బాగుగా,
విరివిగ మేపఁగాఁబడియు వృద్ధినిబొంద వదేమిచిత్రమో, 926

చం॥ గొఱియల నొంటెలం బెనిచి క్రొలఁగఁజూతురు వానిక్షీరముల్,
ధరణి ననేకమర్త్యులకుఁ దస్కరభావము లుగ్గుఁబాలతోఁ
బెరుఁగును, ధర్మకర్మములు పేరున కుండవు, వీరిచెంతకున్
సిరి యరుదెంచి యుండుటకు సిగ్గులుచుండు, నిఁకేమి చెప్పనా, 927

సీ॥ జపతపంబులు లెస్స సలుపఁజూతురుచుమీ
కలిలోన శూద్రులు క్రతుభుగధిప!
ధర్మపరాయణుల్ తార యాదురుచుమీ
కలిలోన శూద్రులో బలిసపత్న!
వేదముల్పఠియింప విక్రమింతురుచుమీ
కలిలోన శూద్రులో జలదవాహ!
యజ్ఞముల్సేయంగ యత్నించెదరుచుమీ
కలిలోన శూద్రులో కులిశధారి!

ఆ॥ దాతలుం బ్రతిగ్రహీతలు శూద్రులై
క్రాలఁగలరు శక్ర! కలియుగమున,
వంద్యులును సుతీర్థవాసులు శూద్రులే
కాఁగలారు వజ్రి! కలియుగమున! 928

కం॥ భృతకాధ్యాపనశీలతఁ
బ్రతినగరి నుసిళ్ళపుట్టపగిలినపగిదిన్
వ్రతిసురులు సంచరింతురు
శతమన్యూ! మనుపునట్టి శాస్త్రపతి లేమిన్, 929

వ॥ మఱియును,

కం॥ విప్రఁగఁజూడఁదగిన ల
ఘిష్ఠులయన్నంబుదినుచు కేవలకర్మ

నుష్ఠానంబుగ నెంచుచుఁ
దిష్ఠనుస్మృతిత్వమునను దిరిగెద రవనిన్, 930

వ॥ ఇదియుం గాక. 931

సీ. భాషాంతర గ్రంథ పారాయణంబులే
స్వాధ్యాయపఠన ప్రసక్తిగాఁగ
దుర్ధాన సంగ్రహ ధూర్వాహకత్వమే
విహితమౌ సత్ప్రతిగ్రహముగాఁగ
వేదబాహ్య మత ప్రవిష్టమానసతయే
పరమేశ్వర ధ్యాన పరతగాఁగఁ
బారదేశిక వేష భాషావలంబమే
వర్ణాశ్రమాచార వార్తగాఁగఁ

గీ॥ బరసతీ ద్వారముననైన బ్రతుకుఁదెరువె
మాన్యమైన గృహస్థ ధర్మంబుగాఁగ
ధారుణికి నగ్గలంబైన భారమగుచు
నుందు రమణేశ ! కలియుగమందు ద్విజులు॥ 932

అ॥ అధములైన మనుజు లంత్యకాలంబున
గోతులైదు త్రవ్వికొంద్రు భ్రాంతి
నంఘ్రియుగళమునను హస్తద్వయంబున
శిరమునం బ్రణష్టచేతనులయి, 933

క॥ పొందుదురు మ్లేచ్ఛభావము
బృందారకవర్య ! యెల్లద్విజులును బ్రజలున్
నిందిత కర్మోత్సవతను
సందేహము లేక వర్ణ సంకరకరులై, 934

తే॥ సార్థహస్తత్రయాంగులై యాదియందుఁ
గ్రమముగా హ్రాసవృద్ధులం గాంచుచుంద్రు

కార్య కారణములఁ బట్టి కలుగుఁగాని
కలుగ దెంతేని స్వాభావికముగఁ జెలిమి, 935

కం॥ బాటసీయులఁ బరుండ్రు చివరకుఁ
గర మల్పశరీరులగుచుఁ గలిలోన నరుల్,
దొరకక యుండెడు గృహములు
నరాటవీనిబిడమగు ననంత సురేశా! 936

కం॥ అగు మంత్రంబులు వ్యర్థము,
లగు సంయమ నియమములును నల్పఫలంబుల్,
విగతాత్మీయ మహత్త్వము
లగు వ్రతములు వేదములును నధ్వరవిధుల్, 937

ఆ॥ తీర్థములును బూర్వదేశస్వరూపులౌ
మ్లేచ్ఛజనులతో సమేతమగుచు
నగును దూషితంబు లమరనాథా! యుర్వి
స్వస్వభావ మెడలి జలము లేక, 938

కం॥ కుత్సిత మంత్రంబులకుం
గుత్సితతపమాచరించు కుత్సితులకుఁ
గుత్సితమానవులకుఁ బరఁ
మోత్సవకరమగుచునుండు నుర్వి బుభుక్షా! 939

ఆ॥ సత్కులప్రసూతు సౌందర్యవంతు వ
యోనిధిం ద్యజించి యుర్వి జనులు
కుత్సితునకుఁ గన్నకూఁతు నొసంగుదు
రర్థలోభమున సురాధినాథ! 940

కం॥ కన్నెలు బిడ్డలఁగందురు,
కన్నెలు సురతోత్సవంబు గాంక్షింతు రెదన్,

వన్నెలు చిన్నెలు దాలిచి
కన్నెలు పూరుషులతోడఁ గలియుదు రహహా ! 941

తే॥ సత్కులంబునఁ బ్రభవించుసతులుగూడ
మగల వంచింపఁజూతు రమర్త్యనాథ !
ఎంతకాపాడినను భర్త లెల్ల పనులఁ
గరము దుశ్శీల లగుదురు కలియుగమున,

ఆ॥ కరుణమాలి నృపులు కర్షకజనులకుం
బీడ చేయుచుంద్రు పెక్కుగతుల,
నెఱుఁగనట్టితప్పు నేనియుఁ బయి మోపి
ధనము లాగుచుంద్రు జనులయొద్ద,

గీ॥ ప్రాణులకు ద్రోహ మొనరించుపనికిఁ గూడ
దిరుగుచు వధార్హుఁడయిన తస్కరుఁడు దొరక
రాజధర్మముఁ ద్యజియించి రణము సేయు
విభులు ధనలోభమున వాని విడుతు రకట !

తే॥ ఈచతుర్యుగలక్షణం జేతదీయ
మగు ప్రమాణముఁ జెప్పితి నయ్య నీకుఁ,
దొలఁగుఁ గీర్తనసేయంగఁగలిగినట్టి
వాని యాజన్మమరణాంతమైనయఘము,

కం॥ శ్రవణంబేనియు నెవ్వం
డవహితుఁడై చేయఁజూచు నవ్వాఁడును ద
ద్దివసకృతం బగుపాపం
బవలీలం బాయఁగలఁడు నాకాధీశా ! 946

యుగాంతరీయచరిత్రమునకుఁ దెలియకున్నను గలియుగ
స్వరూపము వైశాఖ మాసపత్రికం బ్రచురింపఁబడిన స్కాందమహా

పురాణాంతర్గత నాగర ఖండోక్తప్రకారముగనే యుండియుండుట ప్రత్యక్షసిద్ధము. అన్నింటికంటెను " పండితు ల్పామరపరిహాసపాత్రతఁ గొఱగానియట్టిరై కూరుచుందురు " అన్నదే యిప్పుడు మఱియును ననుభవమునకు వచ్చుచున్నవిషయము. అంటరానివాండ్రో వాళ్లో రెండును గనిపెట్టలేని వారేకదా శ్రుతిస్మృతిపురాణధర్మముల బోధించుచుఁ దదుక్తప్రకారము నడచెడిపండితుల నిందించుచు నస్పృశ్యతా దోషము హేయమును ఘోరమును బాపభూయిష్ఠము నని లోకులకు ధర్మబోధ చేయువారు ? ఈకాలపరిస్థితు లిటులుండునని కని పెట్టుటవలననే యిట్టికాలమున కనుగుణమైన మార్పులు త్రికాలవేదులగు నమ్మహర్షులే చేసియున్నవారు. శ్లో॥ ధ్యాయన్ కృతే, యజన్ యజ్ఞై, స్త్రేతాయాం ద్వాపరేర్చయన్, యదాప్నోతి తదాప్నోతి కలౌ సంకీర్త్య కేశవం॥ ధర్మోత్కర్ష మతీవాత్ర ప్రాప్నోతి పురుషః కలౌ, అల్పాయాసేన ధర్మజ్ఞా స్తేన తుష్టో స్మ్యహం కలౌ॥ అనువాక్యములచే వేదవ్యాసులు కృతయుగమున నీశ్వరధ్యానమునుండియుఁ ద్రేతలో యజ్ఞాచరణమునుండియు ద్వాపరమున నీశ్వరారాధననుండియుఁ గలిగెడి ఘనఫలము కలియుగమునం దొక్క యీశ్వర సంకీర్తనమువలననే కలుగుననియు నిదియే ధర్మోత్కర్షమనియుఁ దెలుపుచు నంతటియల్పాయాసముచేతనే జనులు కృతార్థులగుటకుఁ దనసంతోషమును వెలిఁబుచ్చియున్నవాఁడు. శ్లో॥ యస్తు కార్తయుగో ధర్మో నకర్తవ్యః కలౌ యుగే, పాపప్రసక్తాస్తు యతః కలౌ నార్యో నరా స్తథా। నవిద్వత్తా నశుద్ధార్థో నశుద్ధి ర్మనసః కలౌ, యతోఽత స్సత్యమే వైకం నరాణా ముపకారకం॥ అనువాక్యముచేఁ గలియుగమందలి స్త్రీలును బురుషులును బాపప్రసక్తులగుటవలనఁ గృతయుగధర్మము పనికిరాదనియు విద్వత్తగాని మనశ్శుద్ధిగాని పరిశుద్ధకార్యములుగాని లేనికారణమున నొక్కసత్యమే యుపకరింపవలెననియు నాదిత్య పురాణమును,

శ్లో॥ సర్వాణి ధర్మజాలాని సాపాయాని కలౌయుగే,అన్నదానం హరే ర్భక్తి రనపాయ మిదం ద్వయం॥ అనువాక్యముచేఁ గలియుగమం దేధర్మములు చేసినను సక్రమముగా నిర్వర్తింపఁబడక యపాయము గలిగించుననియు నన్నదానమును హరిభక్తియు నీరెండునే యనపాయములనియు మఱియొక స్మృతియు "హరేర్నామైవ నామైవ నామైవ భవభేషజం,కలౌనాస్త్యేవ నాస్త్యేవ నాస్త్యేవ గతిరన్యథా॥కృతే కృతయుగం తస్య కలిస్తస్య కృతే యుగే, యస్య చేతసి గోవిందో హృదయే యస్య నాచ్యుతః" అను శ్లోకద్వయముచేఁ గలియుగమందు సంసారమను రోగమును గుదర్పఁగల యౌషధము హరినామమేయనియు నంతకన్న వేఱొండు గతి లేనే లేదనియు నెవనిచిత్తమున హరి ధ్యానింపఁబడుచుండునో వానికిది కలియుగముగాక కృతయుగమే యనియు నెవని చిత్తమున హరి ధ్యాతుఁడుగాకయుండునో వానికిఁ గృతయుగము గూడఁ గలిప్రాయమేయనియు నారదుండును వాక్రుచ్చియున్నవారు. కలికాలజనులు మందబుద్ధులగుటవలనఁ దరణోపాయ మతిసులభముగాఁజెప్పి కష్టసాధ్యములగు కొన్నింటిని గలివర్జ్యములుఁగాఁగూడ నిర్దేశించిరి. చూడుఁడు, స్మృతిరత్నాకరము ౧౩, ౧౪, ౧౫ పుటలు.

శ్లో॥ విధవాయాం ప్రజోత్పత్తౌ దేవరస్య నియోజనం, కన్యానా మసవర్ణానాం వివాహశ్చ ద్విజన్మనాం, ద్విజస్యాబ్ధౌతు నౌయాతు శ్శోధితస్యాపి సంగ్రహః ప్రాయశ్చిత్తవిధానంచ, విప్రాణాం మరణాంతికం, సంసర్గదోష స్తేనాద్యైర్మహాపాతకనిష్కృతిః, వరాతిథిపితృభ్యశ్చ పశూపహరణక్రియా, దత్తౌరసేతరాణాంచ పుత్రత్వేన పరిగ్రహః। బ్రాహ్మణాదిషు శూద్రస్య పచనాదిక్రియాపిచ, మాంసదానం తథా శ్రాద్ధే వానప్రస్థాశ్రమ స్తథా దత్తాక్షతాయాఃకన్యాయాః పునర్దానం వరస్యచ ఏతాని లోకగుప్త్యర్థం కలే రాదౌ మహాత్మభిః, నివర్తితాని కర్మాణి వ్యవస్థాపూర్వకంబుధైః॥ వంశవిచ్ఛేదమగుతఱి విగతభర్తృక

మఱఁదితోఁగలసి సంతతి గాంచుటయు బ్రాహ్మణు లితరవర్ణస్త్రీల వివాహమాడుటయు బ్రాహ్మణుఁడు సముద్రయానము చేయుటయుఁ బ్రాయశ్చిత్తము చేసికొన్నవానినైనను బరిగ్రహించుటయు విప్రులకు మరణాంత ప్రాయశ్చిత్తమును స్తేనాదులతోడి సంసర్గదోషమును మహాపాతకనిష్కృతియు నతిథిపూజనమునకును బితృకార్యములకును బశూపహరణక్రియయుఁ గడుపునం బుట్టినట్టి వానిని బెంచుకొన్న వానిని దప్ప నితరులఁ బుత్రులఁగాఁ బరిగ్రహించుటయు బ్రాహ్మణులయిండ్ల శూద్రులు వంటచేయుటయు శ్రాద్ధమందు మాంసదానమును వానప్రస్థాశ్రమమును నొకరికిచ్చిన కన్యకను గర్భాధానముగాకపూర్వము మఱియొకరి కిచ్చుటయు వీనిని గల్యాదియందు మహాత్ములు వ్యవస్థాపూర్వకముగా లోకగుప్త్యర్థమై నివర్తించియుండిరి. శ్లో॥ అన్యే కృతయుగే ధర్మాస్త్రేతాయాం ద్వాపరే తథా, అన్యే కలియుగే నౄణాం యుగహ్రాసానుసారతః॥ అను పరాశరోక్తి యుగానుసారముగాఁ గొన్ని కృతయుగమునకును గొన్ని త్రేతాయుగమునకును గొన్ని ద్వాపరయుగమునకును గొన్ని కలియుగమునకును ధర్మములని చెప్పుచున్నది కాని కృతయుగధర్మముల నీకలికాలమున ననుష్ఠింపవలెనని చెప్పుటలేదు. ఋషులు పరమదయాళువులై సర్వదా ప్రజాహితమునకయియే పాటుపడెడివారు. కనుకనే, శ్లో॥ త్యజేద్దేశం కృతయుగే త్రేతాయాం గ్రామముత్సృజేత్, ద్వాపరే కులమేకంతు కర్తారంతు కలౌయుగే॥ అనువాక్యముచేఁ బరాశరుఁడు కృతయుగమున దోషి నివసించు దేశమును త్రేతనుఁ గ్రామమును ద్వాపరమున నాతని కులమును వదలవలెనని చెప్పుచుఁ గలిలోఁ గర్తనుమాత్రము వదలినఁ జాలునని యనియున్నవాఁడు. కావునఁ ద్రికాలవేదులగు ఋషులయందౌదాసీన్యముగనఁబఱచుట యతిగర్హితము. ప్రకృతధర్మములు బ్రహ్మ

ర్షులచే నిర్విధమునఁ బ్రతిపాదింపఁబడియుండ భాషానభిజ్ఞులగు పాలకోడేటి గురుమూర్తిమున్నగు వారు పంచమోద్ధరణసంఘమునఁజేరి దేశనాయకులయొక్కయు మతగురువులయొక్కయు నభిప్రాయములని కొన్ని జనులకు వినిపింపఁగడంగిరి. హిందూసంఘమునుబట్టి పీడించుచున్న యీరోగమునుగూర్చి వివేకానందస్వామివారేమియో చెప్పియున్నారఁట కనుఁడు.

“ మనబ్రదు కెంతనవ్వులపాలైనది. ఒకమాదిగవాడు మన హిందూమతమందుండి మనదగ్గరకు వచ్చినపుడు వానిని బొబ్బలరోగమువలె చూచి భయపడి దూరదూరమునకుఁ బోవుదుము. కాని పాదిరీదొరగారు కొంచెము నీళ్ళను నెత్తిమీఁదచల్లి యేదియో ప్రార్థనను గొణగినతరువాత ఆమాదిగవాడే చీలికలచొక్కా నొకదానిని తొడుగుకొని అతి పూర్వాచారపరాయణుఁడగు హిందువునియింటిలోనికి వచ్చినపుడు వానికి కుర్చీనిచ్చి యుచితమర్యాదలను చేయని హిందువుండుండడని నేను గట్టిగా చెప్పగలను. ఇంతకన్నను నగుబాటు వేరొకటుండదు ”

పాదిరీదొరగారుగానీ బ్రహ్మదేవుఁడుగానీ, మాదిగవాని నెత్తిమీఁద నీళ్ళేచల్లనీ నేయినే పోయనీ నిజమైనపూర్వాచారపరాయణుఁడట్టివాని నాత్మాలయమునకు రానిచ్చి యాసనప్రదానముచే నాదరింపఁడు. వారితో వీరికున్న పసియుఁ గనఁబడదు. కావున నిట్టివ్రాఁతలు వ్రాసికొనుటయే హాస్యాస్పదము. అప్రమాణసిద్ధమని యందుల కంగీకరించుటలేదుకాని యంటనీయకున్నమాత్రముననే యవ్వారికఖిలభూతములందును ననుగ్రహము లేకపోలేదు. వృథాజల్పనములు తప్ప వారిని బూసికొనితిరిగెడివారు త్రవ్వి తలకెత్తుచున్నది లేదు. తిరుగనివా రెత్తనిది లేదు. నిమ్నజాతుల కేర్పడియున్న హైన్యము శ్రుతిస్మృత్యుక్తవిధంబున జన్మాంతరీయ దుష్కృతసిద్ధముకాని హిందూమ

—♦ పద్మావతీ చరిత్ర ♦—

తే॥ అట్లు మానుష్యమెనసిన యద్రితనయ నిల్పినటువంటి పంచపిండికయు నదటఁ
గెలఁగుఁ, దద్గౌరి నీక్షణ సేయుమాత్ర స్త్రీలు సౌభాగ్యమునుబొంది చెలఁగఁగలరు,

వ॥ సూర్యుండు వృషభరాశిగతుండై యుండ జ్యేష్ఠశుక్లచతుర్దశీతిథిం దత్పంచపిండికాగౌర్యపరిభాగంబున రేయుంబవళ్లును దోయంబు స్రవించు యంత్రంబు గట్టించు స్త్రీకిఁ బరమసౌభాగ్యంబు ప్రాప్తించు, గౌరీసంబంధములగు సమస్త వ్రతంబులును సమస్త దానంబులును గావించిన నెంతఫలంబుగల్గు నంతఫలం బీయంత్రమూలంబున సిద్ధించుఁ, గావున నాఁడువాండ్రు సౌభాగ్యంబు పొందఁ బ్రయత్నపూర్వకంబుగా జ్యేష్ఠమాసంబున జలయంత్రంబును గట్టించునది, ౨౨౩

సీ॥ తత్ప్రీతిదములైనయెట్టి వ్రతంబుల నెన్ని గావించిన నేమిఫలము,
కాయకష్టము బిట్టుగలిగించు నియమంబు లెన్ని గావించిన నేమిఫలము,
చిత్తమేకాగ్రంబుఁ జేసి మంత్రజపంబు లెన్ని గావించిన నేమిఫలము,
ఆజ్యాహుతులతోడ నధికమౌ హోమంబు లెన్ని గావించిన నేమిఫలము,
సప్తజన్మములను సౌభాగ్యయుతయౌచు వంధ్యగాక యుండ వాంఛ గల్గి
జ్యేష్ఠ సితచతుర్దశిం గౌరికై జలయంత్ర మునుపవలయు నంతెకాని" ౨౨౪

వ॥ అనవుడు శౌనకాదిమహర్షులు ౨౨౫

కం॥ "గౌరి చతుర్భుజయని భువి సూరిజను లెప్పుచుంద్రు, చూచిన నదియే
తీరునఁ గనఁబడియెడి, నిఁక నే రీతిం బంచపిండ యీయమ యయ్యెన్?" ౨౨౬

వ॥ అని ప్రశ్నించుటయు సూతుండిట్లనియె, ౨౨౭ [గౌరి

తే॥ "ఎపుడు ప్రళయంబు గాఁగల దపుడు పంచపిండమయ యనఁగ మెయి దాల్చుచుండు
పరమశక్తి తదీశ్వరి పాయులార! నిచ్చలును ముజ్జగంబుల నిలిచియుండు ౨౨౮

వ॥ ఈయమ పృథివ్యప్తేజోవాయ్వాకాశంబుల స్పష్టర్థమై రక్షించుఁ గావునఁ బంచపిండికయగుచుండెడుఁ, గేవలగౌరీపూజనంబున కన్నఁ బంచపిండికాగౌరీపూజనంబున వేయిరెట్లు ఫల మధికంబు, జ్యేష్ఠమాసంబున ధారాపాత్రం గట్టి పూజించుట మఱియు విశేష, మీ విషయమై కాశీరాజభార్యావృత్తాంతరూప పురాతనేతిహాసంబు విష్ణువు ప్రశ్నించిన లక్ష్మి యిట్లనియె, ౨౨౯

క॥ "కాశీపుర భేదనమున కీశుండు జయసేనుఁడనఁగ నెసఁగెను మును, పా
ధీశాలికిఁ బదినూఱుల యాశీవిషవేణు లుండి రర్ధాంగు లహా! ౨౩౦

ఆ॥ మద్రదేశమేలు మహీపు విష్వక్సేను ననుఁగుఁగూఁతు రస్మదంశజాత
పరమసుందరాంగి పద్మావతీనామ్ని పతికిఁ గరము ప్రీతిపాత్రమయ్యె, ౨౩౧

కం॥ అనుదిన మా యంగన ప్రొద్దున నే వేగ లేచి పూతతో యంబగు గం
గను డాయుచుఁ దత్తీరంబునఁ జెలఁగెడి పుట్టుమట్టి ప్రోవొనరిచి తాఁ ౨౮౩
సీ॥ పంచపిండాత్మిక భగవతి రచియించి పంచమంత్రము లుచ్చరించుకొనుచుఁ
జీనాంబరముఁగట్టి శ్రీగంధముం బూసి పూలెత్తి సాంబ్రాణి పొగలు వేసి
నానాసుభక్ష్యము ల్నైవేద్య మొనరించి సంగీతముం బాడి నిక్కి నాడి
దశవర్ణలగు విప్రతాపసరసాత్ముల కాయాయి దానంబు లాచరించి
భూరివాద్రిత్ర నిస్వనంబులు సెలంగ వెండియును నింటికేతెంచుచుండుటయును
దిన మొకింతగఁ బెరిఁగి యాతీఁగఁ బోఁడి కగ్గలంబయ్యె సౌభాగ్య సంబుజాక్ష !
కం॥ తమకంటె నధిక సౌభాగ్యము గాంచి తదబ్జనయన యలరారుటయున్
గ్రమముగ సపత్ను లెల్లరు నమితంబగు దుఃఖమొంది యాత్మలలోన్ ౨౮౪
మత్తకోకిల॥ పంచపిండభజించి యీదృశభాగ్యముంగడియించెఁదా
నంచుఁగొందఱు మంత్రతంత్రము నావ్యసిత్తని కొందఱున్
సంచితంబగు నాట్టిపుణ్యము చాలనుండుటచేత ని
ట్లించుఁగొందఱుఁ బల్కుచున్ బహుభావనంబులు చిన్నసైన్ ౨౮౫
కం॥ భాగీరథీతటంబున నాగుణవతి పంచపిండ నర్చించు సదన్
దా గుమిగూడినదై యా స్త్రీగణ మటుదనియెఁ గతము తెలిసికొనంగన్, ౨౮౬
వ॥ పనివిను వారినందఱను బాగుగఁ జూచి తదబ్జనేత్ర తా
నొనరుచు పూజ సైత మటులుంచి కృతాంజలిపూర్వకంబుగా
వినయవిధేయత ల్సెలఁగ నే యెదురేగి “ యిటేఁగుదెంచు నా
పని యదియేమి ” యంచుఁ దగు ప్రశ్నమొనర్ప సపత్ను లెల్లరున్ ౨౮౭
కం॥ “నీసౌభాగ్యముచేతను మాసౌభాగ్యంబు దహ్యమానంబగుటం
జేసి విషణ్ణులమై నిన్డాసితి మేటితోఁప కేటుల నాళీకముఖీ ! ౨౮౮
ఆ॥ అనయమీవు మృణ్మయంబైన పంచపిండను భజించి దీని ననసినావొ ?
మంత్ర మెదో జపించి మఱి యిట్లులైతొ ? గోప్యంగా నొకయున్న నది వచింపు ”
కం॥ అనుటయుఁ బద్మావతి యిట్లను, “ యుష్మత్ప్రష్టమైనయది గోప్యంబు, వా
కొనఁగూడ దేరికిని, నైనను మీరడు వచింతువినుఁడు నలినదళాక్షుల్ ౨౯౦
ఆ॥ గౌరిపూజ నేను గావించుచుండంగ నేగుదెంచివార లీర లిటకు
నదియుఁగాక యాదు రక్కలుఁ జెల్లెండ్రు, నేలయిాగ్యవేళ నొపయినను నాకు,
ఆ॥ నేను ప్రాగ్భవమున మానినీగణులార ! సుసుభసంజ్ఞమైన గొప్పవీటు
వీరసేనుఁడనెడి పేరఁ జెలంగెడి యవనజునకుఁ దనయ, నధికవినయ, ౨౯౧

కం॥ అట్టినను నొక్క వణిజునిపట్టి కిడెను నాదుతండ్రి, పంచాతురముల్
పెట్టెను వారణంబుగ నప్పట్టున మాతల్లి, నాదుభాగ్య మదేమో, ౨౯౩

ఉ॥ వెట్టుచు నాకు నన్గనిచి " బిడ్డరొ ! యియ్యవి గౌరిపూజలో
బిట్టుపయోజ్యముల్, మఱియు వీనిఁ బదించి భజింపకుండ నె
వ్వట్టున నేనియున్ సలిలపానము సేయకు, తన్మహత్త నీ
పట్టినపట్టు నెగ్గు " నని బాగుగఁ దత్క్రమ మెల్లఁ జెప్పెడున్ ౨౯౪

ఉ॥ పెండిలి సేసి నాదుపిత పెన్మిటి వెంబడిఁ బంపినాఁడు న,
న్నండజయానలార ! యట నత్త కడుంగడు మూఢురాలు, నా
కుండిననోము నోఁచుకొన నొప్పక యేవొ పనుల్విధించు చు
ద్దండతఁ జూపఁగం బోడఁ గెఁ దజ్జరఠాంగన యేమిచెప్పెదున్,

ఆ॥ ఆ పెచూడకుండ ననుదినం బే నీళ్లకరిగి నప్పు డచటి బురదమట్టిఁ
బంచపిండికలను బాగుగాఁ గావించి పంచమంత్రముల సమంచితముగ ౨౯౫

తే॥ భక్తిఁ బూజించి మరల నాపంచపిండికలను జెఱువునఁబడవైచి నిలయమునకు
వచ్చుచుండెడిదాన నీవహింసి రహిన్నిట్టు లొకకొన్ని యబ్దంబు లరుగుటయును ౨౯౬

తే॥ నందు వేసవిలోన నామగఁడు బేరమునకునై దూరదేశంబుఁజనుచు నన్ను
వెంటఁగొంపోయెఁ, జెనుకూపముంటఁజూచి విడిసెను నసార్థముగ నొక్కవిపినమందు

కం॥ అనూయిచుట్టు స్థలమైన బిడా రుంటఁజేసె యువతుల నొకచోఁ
బానీయాకృతితోడం గాపంబడెడి మరుభూమి కడకరిగితి నేన్, ౨౯౭

చం॥ అరిగి నిరాశనై మరలునంతకు నెత్తికిఁ బ్రొద్దువచ్చెఁ, ద
త్కరములు మేనఁబాఱి కడుఁగాఁకయు పెట్టెను, గాళ్లు బొబ్బలె
త్తుచు కుచుకుచుక్కనం బొడువ కుజేపయిం బడిపోతి, లోష్టశం
బరతృణవర్జితంబయిన బాధ నిపాతితుఁడై నృపుండు ముక్ ౨౯౮

కం॥ ఇసుమున యజ్ఞంబొనరిచి వెస భక్త్యగ్రాహ్యులైన వేలుపులను సం
తసమునఁదేల్చుట మన్మానసమున స్ఫురియించె నేమనంగల దింకన్, ౩౦౦

ఆ॥ అంత నేనుగూడ నైదునొసిక్తి సికతము నే సుహాసిగాఁగఁజేసి
యెదుమంతరముల నర్చించి ప్రాణము ల్విడిచితిని రయంబ పడఁతులార ! ౩౦౧

ఆ॥ ఆవిశేషమున దశార్ణభూనాయకు నసుఁగుబిడ్డనగుచు జననమంది
విదితపూర్వజన్మవృత్తాంత నైతి, నింకేమి చెప్పవలయు నింతకన్న, ౩౦౨

కం॥ వయసున వివాకంబైన జినయియోరును సౌభాగ్యమునకు నైతిని బేద, ని
శ్చయమిది, యిటుగావున నస్పణ్మజపిండము నైదొనర్చి మఱిమతిభక్తిన్ ౩౦౩

శా॥ గౌరీభావన నిత్య సర్చనములం గావించుచున్నాన, నా
కీర లూపజ్యలుగానఁ జెప్పితిని మీ కీగోప్యవృత్తాంత, మో
వారిరత్నములార! నాదయిన యౌన్నత్యంబు సర్వంబు నా
గ్గౌరీదేవి యనుగ్రహోత్తమమడీ, తథ్యంబు వాక్రుచ్చితిన్ ” ౩౦౪
కం॥ అనియిటు వాక్రుచ్చుటయును వినయము పెనఁగొన నమున్న విధియించి తదం
గన లా పెత్తోడ నంజలియొనరిచి వెస నిట్టులనిరి యౌవనమాలీ! ౩౦౫
కం॥ “ ఏమంత్రపంచకముచే నామాహేశ్వరి ప్రసన్నయయ్యెనో మాకీ
నామంత్రపంచకంబును బ్రేమను వచియింపుమమ్మ ప్రియమొనగూడన్ ” ౩౦౬
కం॥ నావుడు “ యథేచ్ఛగం దద్దేవిని బ్రార్థింపుఁ ” డనుచుఁ దన్నగ నాప
ద్మావతి మంత్రిము లైదును నే వక్కాణించె ” ననుచు వివరించుటయున్ ౩౦౭
కం॥ “ మును పద్మావతిచేత సమనుష్ఠితంబయి సపత్నులందఱికిని శ్రీ
తిని జెప్పఁబడిన మంత్రములను జెప్పుము నాకు, వాని లా వెట్టిదియో ” ౩౦౮
వ॥ అని విష్ణుదేవుండు ప్రశ్నింప లక్ష్మిదేవి ౩౦౯
శ్లో॥ “ నమః పృథివ్యై శాంతిశ నమ ఆపోమయే శుభే
తేజస్విని నమ స్తుభ్యం నమ స్తే వాయురూపిణి
ఆకాశరూపసంపన్నే పంచరూపే నమోనమః ” ౩౧౦
వ॥ అనుమంత్రంబు లుచ్చరించి ౩౧౧
తే॥ వీనితోడఁ బద్మావతి తాను బూర్వ మీశ్వరీపూజయొనరించి యితరసతులు
పొందఁగారాని రాజ్యంబు పొంది హాటకేశమున రత్నమయగౌర నెలవు నిలిపె,
కం॥ ఆగౌరిం గొలిచిన యలనాగను బెనిమిటి ప్రేయింబునం గాంచును దా,
నోగరుడవాహ! మఱియును వేగ వశియించు దాని వృజినములెల్లన్, ౩౧౨

—• పద్మావతి పంచపిండికం గొల్చి దేవత్వంబు నొందుట •—

కం॥ ఈవిధమునఁ బద్మావతి దేవీపూజనమువలనఁ బిఱని రాజ్య
శ్రీవడసియు సౌభాగ్యము యౌవనముం గలదియయ్యును ననపత్యతమై ౩౧౪
కం॥ రేయుంబవలును దుఃఖము కాయము దహియింప నుండు కాలమునఁ దప
శ్శ్రీయుతుఁడగు దుర్వాసుం డాయింటికి నేగుదెంచె “ హరహర! ” యనుచున్
ఆ॥ ఏగుదెంచునతని నీక్షించి తద్భక్తి నెదురునడచి యర్ఘ్యమిచ్చి వేగ
నాసనంబు వైచి యందుఁ గూర్చున్నపై స్వాగతంబు జరిపి యధికభక్తి. ౩౧౬
ఆ॥ “ నీదు కాళ్ళుకడిగి నిజశిరోజములచేఁ దుడిచినట్టినాదు దులితుఁడైన
ధన్యలమవిభుండు ధరణీతలంబున మఱియొకండుగలఁడె మౌనినాథ! ౩౧౭

కం॥ చెపు మస్మదీయగృహమున కపు డీవరుదెంచు కార్య మెద్దియొ, యేత
ద్వీపుల సమస్తం బిమ్మనునప్పుడైనను వెనుకదీయ కర్పింతు వెసన్" ౩౧౯

కం॥ అనియిటు వాక్రుచ్చుటయును "జనవర ! నీ యింటిలోనఁ జాతుర్మాస్యం
బును వృత్తికాగ్రహణమును బొనరుతు, శుశ్రూష చేయఁబూనఁగవలయున్"

చ॥ అని ముని యాజ్ఞయిచ్చుటయు "నట్లెయొనర్చెద" నంచు నాతఁడ
ప్పుని తన భార్యతోన్ నుడువ భక్తిఁ దదంగన బిడ్డ తండ్రికిన్
బొనరుచున ట్లుపాసనము ప్రొద్దును మాపును జేసె వానికిన్
దనయెడలం గృపారసము తద్దజనింపఁగ జీవితేశ్వరా ! ౩౨౦

శా॥ చాతుర్మాస్య ముగించి యేగునెడఁ దచ్ఛాపాయుద్ధుం డాయమన్
బ్రీతిన్ దగ్గఱఁ జేరఁజీఱి "చెపుమీ బిడ్డా ! త్వదిష్టంబు" నాఁ
జేతులోమ్మడిచి యిట్లనున్, "విను మునిశ్రేష్ఠా ! మహారాజ్ఞియన్
ఖ్యాతింగాంచియుఁ బ్రాయమందు మనియూన్ సంతానముం గాంచమిన్, ౩౨౧

కం॥ రేయుంబవలు దహింపఁగఁ జేయంబడుచుంటిఁ గానఁ జెప్పు మపత్య
శ్రీ యొనగూడు నుపాయం, బోయనఘా ! వ్రతమొ నేమమో దానంబో" ౩౨౨

చం॥ అనవుడుఁ జాలసేపు తన యాత్మను యోజనచేసి యాతఁ డి
ట్లనియెను, "బూర్వజన్మమున నమ్మరో ! నీ యవసానకాలమం
దునను బ్రతప్తవాలుకలతోడను గౌరి నొనర్చి కొల్చి, తం
దున నిటు దప్యమానవయి దుఃఖమునం దెదు రాజ్యమొందియున్, ౩౨౩

కం॥ దేవత పసునంయుక్తిని భావములందుండుఁగాని పాషాణమునన్
దా వసియింపదు, మఱియును బావన మృత్కాష్ఠములను భాసిల దెపుడున్, ౩౨౪

తే॥ భక్తిగలభావమున మంత్రబలమునుండి యరుగుదెంచిన యీశ్వరి నరుణకిరణ
తప్తవాలుకలంజేర్చి తద్దఁగొల్చి తిందునను సీదుమెయిఁ దాప మధికమయ్యె, ౩౨౫

ఆ॥ కాన రత్నమయముగాఁజేసి పంచపిండాఖ్యగౌరి భక్తి హాటకేశ్వ
రమున నిల్పి యంత రవి వృషభగుఁడుగా వారియంత్ర మామెపైని గట్టు, ౩౨౬

కం॥ రాత్రిందివములు ధారాపాత్రింబుననుండి జలము పైఁబడుకొలఁదిన్
గోత్రాధీశ్వరతనుభవగాత్రింబున శైత్యమొదవుఁ గమలదళాక్షీ ! ౩౨౭

ఆ॥ అచటఁ జల్లఁబడుదు నట్టి నీదాహంబు శాంతిఁబొందఁగలదు సక్రమముగ,
దాహమాఱ గర్భధారణమొనరించి ఖ్యాతుఁడైనపుత్రుఁ గాంచఁగలవు" ౩౨౮

కం॥ అనియిటు వాక్రుచ్చుటయును విని పద్మావతి "మహాత్మ ! వితథంబగు నీ
మనుజత్వముతో నాకీకఁ బనిలేదు, మదిన్ విరక్తి ప్రభవించెఁ గడున్, ౩౨౯

ఆ॥ సకలదేహధారి నికరంబు బ్రిదుకును నేటివఱదవంటి దెంచిచూడఁ,
గాన మామకీన మానుషభావంబు తొలఁగువ్రిత మెదేని తెలుపుమయ్య" ౩౩౦
కం॥ అనియడుగుడు దుర్వాసోముని వర్యుఁడు కొంతసేపు మునుచివరను దృ
ష్టినినిల్పి ధ్యానమొనరిచి మనుజాధిపురాణితోడ మతి యిట్లనియెన్, ౩౩౧
కం॥ "కలలోకపుణ్యవ్రితమో యలివేణీ! గౌరికద్ది యతితుష్టికరం,
బిల దానింబొనరించిన యెలనాగలు దేవభోగ మెనయుదురోజన్, ౩౩౨
తే॥ గోమయాఖ్యమహాదేవి గోమయమునఁ జేసి గోలోక మొందిరి స్త్రీలు కొంద,
తామహాదేవిఁ గొలిచిన మబ్జవదన! దేవతాభావమునుబొంది తేజరిలెదు" ౩౩౩
కం॥ అనియిటు వక్కాణించుచుఁ గనుగొని మునివర్య "నెట్టి కాలంబున నీ
ఘనవ్రితము చేయఁగావలయును? విధియెది? చెప్పుమయ్య రోమఋషి!" యనినన్,
కం॥ దుర్వాసుఁడు పద్మావతి గుర్వనుకంపామతిఁ గనుగొని యిట్లను, "నో
చార్వంగి! దేనినొనరిచి నిర్వృతిగాంచెదరు స్త్రీలు నీకదవినుతున్, ౩౩౫
తే॥ భాద్రబహుళతృతీయను భాస్కరోద్భవమునకుం బూర్వమే లేచి పండ్లుదోమి
శ్రద్ధమై గౌరినామము ల్చదువుకొనుచు సలుపవలె నుపవాసంబు జలజనయన!
కం॥ అంత నిశాగమమున నో కాంతా! మృణ్మయములైన గౌరమ్మలునా
ల్గింతయు బాగుగ నొనరిచి యంతఃపరిశుద్ధితోడ నర్చింపవలెన్, ౩౩౭
శ్లో॥ "హిమాచలగృహే జాతా దేవి త్వం శంకరప్రియే
మేనాగర్భసముద్భూతా పూజాం గృహ్ణ నమోస్తు తే" ౩౩౮
కం॥ అనుమంత్ర ముచ్చరించుచుఁ దనయా! తొలిజామునందుఁ దద్దేవికిఁ బూ
జనమొనరింపఁగవలయును, విను పూజాద్రవ్యములను వినిచెద నింకన్, ౩౩౯
కం॥ ధూపము కర్పూరంబున, దీపము ఘృతసిక్తరక్తవృషసూత్రమునన్,
బాపురెయన నొనరిచి జాతీపుష్పాలంకృతిని విధింపఁగవలయున్, ౩౪౦
కం॥ కుడుములు నైవేద్యంబుగ నిడి యెఱ్ఱనివలువఁగట్టి యెంతయు మోదం
బొడగూడ మాదిఫలమున నుడురాజనిభాస్య! యర్ఘ్య మొసఁగఁగవలయున్,
శ్లో॥ "శంకరస్యప్రియే దేవి హిమాచలసుతే శుభే
అర్ఘ్యమేనం మయాదత్తం ప్రతిగృహ్ణ నమోస్తు తే" ౩౪౨
మ॥ అనునీమంత్రమునను యర్ఘ్యదానమున యోజ్యంబొను గ్రాల్గంటి! యో
ఘనవృక్షంబునఁ బూయుపూవులను దద్గౌరీమహాదేవి య

ర్చనముం జేతురో యామహీరుహాప్రు గాఢ్ఠం బేచుమీ దంతిధా
వనముం జేయంగ నర్ఘ్యమాత్రతనునన్ వర్తించునవ్వారికిన్, ౩౪౩

ఆ॥ అర్ఘ్యమునకు నుక్తమగు మాదిఫలము ప్రాశనముం జేసి యవలి జామునందు
నగరుధూపమునను నొగి గుణకాని వేదనముననను గువలయమునను భక్తి ౩౪౪

శ్లో॥ "నామమర్ధంశరీరస్య యా హరస్యవ్యవస్థితా
సామేపూజాం ప్రగృహ్ణాతు లిప్సైర్ దేవ్యైనమో నమః" ౩౪౫

క౦॥ అనునీమంత్రిముచేం ధ్యానమునం బూజించి యర్ధనారీశ్వరయుం
చును నప్పుంబోవు మంత్రింబునం గొశ్చెర నర్ఘ్యమిచ్చి భుజియింపవలెన్,

శ్లో॥ "అర్ధనారీశ్వరాంగా చ సంస్థితా పరమేశ్వరా
అర్ఘ్యమే గృహ్యతాం దేవా స్యాతంసర్వసుఖప్రదా" ౩౪౬

క౦॥ తిగజామున శతపత్రిములం గడుం బైసేసి గుగ్గిలంపుం బొగ వైప
కెగంబ్రాంక ధారికాత్మకము నైవేద్యంబుతోడ నర్ధిశ్రద్ధన్ ౩౪౭

శ్లో॥ "ఉమామహేశ్వరౌ దేవౌ యాతౌ స్పష్టిలయాత్మకౌ
తౌగృహీతా మిమాం పూజాం మయాదత్తాం ప్రభక్తితః" ౩౪౮

ఆ॥ అనెడిమంత్రమున నర్చించి యటుపైని జాజికాయతోడ సరిగనర్ఘ్యమిచ్చి
మెసంగి యదియె తాను మెసవంగవలయుం జూ మద్రిరాజతనయ! మహితవినయ!

శ్లో॥ "ఉమామహేశ్వరౌ దేవౌ సర్వకామసుఖప్రదౌ
గృహీతా మర్ఘ్యమేతంమే దయాంకృత్వా మహాత్తమాం" ౩౫౧

క౦॥ అనునిది త్రిప్రహారార్ఘ్యపు మనువగుం జూ రాజతనుజ! మఱి నాల్గవజా
మునం బంచపిండికాగౌరిని మాన్యవపుష్పములం బరిష్కృతం గాంగన్ ౩౫౨

క౦॥ కొలిచి గ్రంథిరజ మాదేవికిం బొగవేసి నేతం దేలెడి పూరిన్
నైవేద్యం బొనరిచి నిజభావము పరిశుద్ధముగుచు భాసిలుచుండన్ ౩౫౩

శ్లో॥ "పృథివ్యాదీనిభూతాని యానిప్రోక్తానిపంచచ
పంచరూపాణిదేవేశి పూజాంగృహ్ణా నమోస్తుతే" ౩౫౪

క౦॥ అనుమంత్రమునం బూజనమొనరిచి యందుగుఫలంబు నొగి నర్ఘ్యమునకై
వినియోగింపంగవలయును, తనయా! యదియేఫలంబు దాం దినవలయున్, ౩౫౫

శ్లో॥ "పంచభూతమయీ దేవీ పంచధా యా వ్యవస్థితా
అర్ఘ్యమేన మయాదత్తం సా గృహ్ణాతు సురేశ్వరీ" ౩౫౬

క॥ అనునీమంత్రము తుదజామునఁ జేసెడియర్ఘ్యదానమున వినియోజ్యం,
బనుకూలగీతవాద్యస్వనముల నాదైవతములసాన్నిధ్యమునన్ ౩౫౭

తే॥ ఈవిధంబున నారాతిరెల్ల భక్తి నిదురవోకుండఁగడపి యోనీరజాక్ష !
ప్రొద్దుపోడుపున నీరాడి భూమిసురుని సహకుటుంబముగం బిల్చి శక్తికొలఁది ౩౫౮

ఆ॥ వస్త్రభూషణముల శాస్త్రోక్తవిధినిచ్చి పూజసేయవలయుఁ బూవుఁబోఁడి !
మిగులభక్తి గౌరి మృష్టాన్నభక్ష్యనివేదనమునఁ దృప్తిఁబెట్టవలయు, ౩౫౯

ఆ॥ అంత దంతిపైనో యశ్వంబుపైనో గౌరిఁదెచ్చుటయంపు ప్రీతినుంచి
గీతవాద్యములును ఖ్యాతశ్రోత్రిధ్వనుల్ సెలఁగ నుత్సవంబు సేసికొనుచు ౩౬౦

శ్లో॥ "ఆహూతాసి మయాదేవి పూజితాసి మయాశుభే
మమసౌభాగ్యదానాయ యథేష్టంగమ్యతామితి" ౩౬౧

క॥ అనుమంత్రముపఠియించుచు ధునిలోనో తటాకముననో తోయజయుతవా
పినో వైచి మరలనింటికిఁ జనుదేరఁగవలయుఁ బూర్ణచంద్రనిభాస్యా ! " ౩౬౨

క॥ అనివాకొని దుర్వాసోముని యేగుటయును నభస్యమునను దృతీయా
దినమున నాపద్మావతి పోనరిచిత్రవ్రతము రెండువూటలు చనుపై ౩౬౩

క॥ ప్రాతఃకాలంబునఁ దత్పూతవదీతీరమునకుఁ బోయి యచట సు
స్నాతయగుచుండ మును తనచేతం బూజింపఁబడిన శివనిగ్రహముల్ ౩౬౪

క॥ నాలుగు రత్నమయములై బాలుగఁ గనఁబడియె, నపుడు సర్వేశ్వరి యా
బాలం గనుగొని "బిడ్డరో ! నా లలితార్చలనిటుల నాగమునదుమన్ ౩౬౫

క॥ ఉంచెదు ? కైకొనిపోయి సమంచితపగు హాటకేశమందున రహిస్థా
పించుము సకలస్త్రీలకు సంచితకట్టింపుము వీనిమహిమమువలనన్, ౩౬౬

క॥ వరమడుగు మిదురు" ననవుడుఁ "బరమేశి ! మనుష్యగర్భభవమిఁక నాకీ
ధర లేకయుండవలయును, బురుషోత్తము మగనిఁగాఁగఁ బొందఁగవలయున్" ౩౬౭

చ॥ అనవుడు గౌరి వల్లెయని యప్డె యదర్శనమొందుడుం దదం
గన రతినంపుగౌరమల నాల్గిటి నిల్పెను హాటకేశ్వరం
బున, నదియేకతంబుగను బొందెను నిన్ బతిఁగాఁగ, నేనచూ
వనమహానాథ ! యాసతిని, ద్వత్పదపద్మములంటి చెప్పితిన్ " ౩౬౮

వ॥ అనినవిని సత్రధరుండు నవ్వి లక్ష్మింగాఁగిలించుకొని సంతుష్టచిత్తుం
డయ్యెఁ, జతుర్భుజయగు గౌరి పంచపిండికయగుటకుఁ గుఁడు కారణంబియ్యది, మఱియును

౭ నారాయణరావుగారు, దాతారుపల్లె

౮ వేలూరి రామన్న గుప్తగారు, సదాశివునిపేట

౯ రాయచూరి బండేరావుగారు, అయినాపురం.

౧౦ రాచూరి సుబ్బయ్యగారు - శ్రీ శ్రీ విరూపాక్షసంస్థాన ప్రధానమంత్రి

౧౧ ఘంటంభట్లగారి వెంకటభుజంగముగారు - ముసలాపురం

౧౨ దండు గుండేరావుగారు, కరణము - ముసలాపురం

౧౩ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు, పటేలు - ముసలాపురం

౧౪ కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట

౧౫ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల

౧౬ భాస్కరరాయని వెంకట రామయ్యగారు, వంగపల్లి

౧౭ నరసింహస్వామివారు, యాదగిరి

౧౮ బీరకాయల హనుమంతరావుగారు, రాయగిరి

౧౯ జాలూరి వెంకటరత్నముగారు, వకీలు, గుంటూరు

౨౦ మెదక్ కిషన్ రావు దేశముఖు గారు, నల్లపల్లి

౨౧ జానపాటి సుబ్రహ్మణ్యంగారు, పాపయపాలెము

౨౨ చిక్కరాజు మట్టపల్లి రావుగారు, కరణం, చెలకుర్తి

౨౩ కవులూరి నరసింహరావుగారు, ఈలపోలు

౨౪ గోపీశెట్టి వేణుగోపాలరావుగారు, పోలీసుసబిన్స్పెక్టరు, ప్రత్తిపాడు

౨౫ నడింపల్లి నరశింహరావుగారు, రిజిష్ట్రారాఫీసు క్లార్కు, క్రోసూరు

౨౬ రాచకొండ వెంకటరామయ్యగారు, యెనమదల

౨౭ కప్పగంతు సుబ్బారావుగారు - పోలీసుసబిన్స్పెక్టరు - పిడుగురాళ్ళ

౨౮ మండ చినవెంకయ్యగారు, దండమూడి.

౨౯ శ్యామాపంతులగోపాలరావుగారు - వరంగల్లు

3౦ కన్నయ్యగారిసంగయ్యగారు-ముసలాపురం

3౧ చక్కిలం పాపయ్యగారు-ముసలాపురం

3౨ తాళ్ళవలిమె లింగన్న మొకద్దం గారు-గడిపెద్దాపురం

33 కిషన్ రావు దేశపాండ్యాగారు- తాళ్లపల్లి

3౪ తోర్లకొండ లక్ష్మారెడ్డిగారు, క్షీరసాగరం.

3౫ రంగరాజు గోపాలకిషన్ రావు దేశముఖుగారు, పాపురం

3౬ చిప్పకుల శ్రీరామశర్మగారు- నాగులుప్పలపాడు

3౭ గజవాడ వెంకటాచార్యులుగారు, అల్లాదుర్గము

3౮ కాకిరాల రామచంద్రయ్యగారు, మముదాపురము

3౯ లక్ష్మీనారాయణ గాడు సెట్టిగారు, అందోలు

అభినవసరస్వతి

సంపాదకుఁడు — నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది, యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును బ్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు 3—0—0

ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	కరిణీకోద్ధారిణి [పూరె వీరభద్రకవి] ...	0	4	0
2	వాసంతికాపరిణయ నాటకము ...	0	4	0
3	కంసవధ నాటకము ...	0	8	0
4	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)	0	4	0
5	విరూపాక్షపీఠగురుపరంపర ...	0	2	0
6	నీతిగీతలు (సుమతిశతకమునకు సంస్కృతము) ...	0	2	0
7	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము	0	2	0
8	విగ్రహారాధన ఖండనఖండనము ...	0	4	0
9	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి) ...	0	4	0
10	సంగదోషము ...	0	3	0
11	అస్పృశ్యతానివారణ ఖండనము (పల్లాది రామకృష్ణచయనులుగారు)	0	8	0
12	వత్సలనీతిశతకము ...	0	1	0
13	శివానందలహరి (తంగెడ రామకృష్ణకవి) ...	0	4	0
14	నర్సారావుపేట శతావధానము (తిరుపతివెంకటీయము)	0	3	0
15	పశ్యంపుశ్యం ...	0	2	0
16	పశ్యశబ్దవిచారము ...	0	2	0
17	పురశ్చరణము ...	0	2	0
18	శంతనురాజచరిత్ర ...	0	14	0
19	వర్ణవ్యవస్థ ...	0	4	0
20	స్వర్ణకారవ్యవహారము ...	1	8	0
21	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము ...	0	10	0
22	అభినవశాకుంతల నాటకము ...	0	8	0
23	సూతసంహిత-ఆంధ్రము ...	2	0	0
24	స్కాందమహాపురాణాంతర్గతనాగరఖండము (౧ సంపుటము)	1	0	0
25	డిటో నాగరఖండము (౨ సంపుటము)	1	8	0
26	భారతీయప్రబోధము (పిడుపాటి చిదంబరశాస్త్రి)	0	4	0
27	ధర్మనిర్ణయము.	0	4	0

అభినవసరస్వతీ కార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరుజిల్లా.